

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





ఆదివారం 24 నవంబర్ 2024 పేజీలు 12


# ఎలక్ట్రిక్ వాహనాలకు అధిక ప్రాధాన్యం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మార్కెట్‌లోకి రాప్ ఎకో మోటార్స్ ఎలక్ట్రిక్ ఆటో 'ఈ-రాజా'




హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అధిక్ ప్రాధాన్యం ఇస్తుందని నీటి పారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాప్ ఎకో మోటార్స్ తన తొలి ఎల్5 సెగ్మెంట్ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ 'ఈ రాజా'ను ఖైరతాబాద్లో గల అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఏఎస్సీఐ)లో నీటి పారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు.'మేక్ ఇన్ ఇండియా' మిషన్లో తయారైన ఈ ఎలక్ట్రిక్ ఆటోలు ప్రయాణికులు, సరుకు రవాణా వేరియంట్లలో కలవు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాలు రాష్ట్రానికి, దేశానికి ఎంతో అవసరమన్నారు. కాలుష్యాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు ఇంధనంపై పార్లమెంటరీ కమిటీలో భాగమయ్యానన్నారు. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడంపై దృ్ఎష్టి కేంద్రీకరించానని చెప్పారు. అప్పుడు ఛార్జింగ్, మౌలిక సదుపాయాల కొరత, ఈవీ తయారీదారుల సమస్యలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాల్సిన చర్యలను అర్థం చేసుకున్నానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వమైనా, రాష్ట్ర ప్రభుత్వమైనా ఎలక్ట్రిక్ వాహనాలను త్వరగా ప్రవేశపెట్టే వెసులుబాటు కల్పించాలన్నారు. ఇప్పుడు ఢిల్లీ పరిస్థితి అందరికి తెలుసన్నారు. మిగతా 2లో

# సంక్షేమ హస్టల్‌లో నాణ్యమైన భోజనం పెట్టాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విద్యార్థులకు గుణాత్మకమైన విద్యతోపాటు నాణ్యమైన ఆహారాన్ని అందించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేకంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఏస్సీ,ఏస్టీ,బి.సి.,మైనార్టీ,గురుకులాల అధికారులు, ప్రత్యేక అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, అలాగే విద్యా ప్రమాణాలు పెంచేందేకు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలోని 164 ఏస్సీ,ఏస్టీ., బి.సి.,మైనార్టీ వసతి గృహాలలను సందర్శించి,వసతి గృహాల్లోనిస్టోర్ రూమ్,భోజనం,వంట పాత్రుల శుభ్రంగా ఉంచాలని, విద్యా బోధన సరిగ్గా ఉందా లేదా అని వసతి గృహాలవారి పనితీరును తనిఖీ చేసి అట్టి ఫోటోలను నివేదికలు రెండు రోజుల్లోసమర్పిం చాలని ఆయన ఆదేశించారు. వసతి గృహాలను తనిఖీ చేసేందుకు 82 మంది ప్రత్యేక అధికారులు నియమించడం జరిగిందని,ఒ క్కొక్కరు రెండు ఇనిస్టిట్యూషన్‌లను తనిఖీ చేయాలని,వారి తోకల్సి భోజనాలు చేయాలని ఆయన సూచించారు. తక్కువ మార్కులు వచ్చిన వసతి గృహాల వార్డెన్స్,హెడ్ మాస్టర్‌లపై చార్జెస్ ఫ్రేమ్ చేయడం జరుగుతుందన్నారు. తాగునీరు శుద్ధిగా ఉండాలని,పిల్లల ఆరోగ్యానికి ఏక్కువ ప్రాధాన్యత కల్పించాలని ఆయన సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్లు, జిల్లా సంక్షేమఅధికారులు పెరిక యాదయ్య,కోటాజీ,ఇలియాజ్ అహ్మద్, ఆర్.డి.ఓ.లు, తహసి ల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కార్తీక వన భోజనం

# వివాహ పరిచయ వేదిక కార్యక్రమం

**దేవాంగ కుల బాంధవులు పెద్ద ఎత్తున హాజరుకావాలి**

**తెలంగాణ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం చైర్మన్ పడాల వీరభద్రరావు పిలుపు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం, మరియు దేవాంగ సంక్షేమ సంఘం కోటి హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ ఆదివారం ఉప్పల్ భగాయత్ హెచ్.ఎం.డి.ఎ లే అవుట్‌లోని దేవాంగ ఆత్మ గౌరవ భవన (గ్లోబల్ సెంటర్) ప్రాంగణంలో కార్తీక మాస వన బోజనములు, 49వ దేవాంగ యువతీ యువకుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమములు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం చైర్మన్ పడాల వీరబధ్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. పరమపూజ్య శ్రీశ్రీశ్రీ దయానంద పురి స్వామీజీ దేవాంగ జగద్గురువు, హంపి హేమతూటం పీఠాధిపతి కర్ణాటక వారి సమక్షంలో జరిగే ఈ కార్యక్రమములకు ముఖ్య అతిధులుగా బిసి సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ కార్పోరేటర్ మదుముల రజితరెడ్డి, విశిష్ట అతిథులుగా రిటర్డ్ ఐ.ఎ.ఎస్ అధికారి టి. చిరంజీవులు, శ్రీ శక్తి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ డి.వి. మనోహర్, వేణిరావు ఫౌండేషన్ చైర్ పర్సన్ రత్న, ఆల్ ఇండియా దేవాంగ కోష్టి ఫెడరేషన్ అధ్యక్షులలు అరుణ్‌రావు పరోడె, దేవాంగ సత్రం శ్రీ శైలం, తిరుపతి అధ్యక్షులు బొమ్మన దుర్గాప్రసాద్‌రావు, సి.ఎం.ఆర్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మేనేజింగ్ డైరెక్టర్ మావూరి వెంకటరమణ, సి.ఎం.ఆర్ తెలంగాణ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ అల్లక సత్యనారాయణలు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. మిగతా 2లో


'సూర్య' దినపత్రికకు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

MYTHRI™ Hospital
Committed to Excellence

Opp. Pillar No. 83, PVNR Expressway,
Gudimalkapur Road, Mehdipatnam,
Hyderabad - 500006

"The foundation of good health starts here, as we proudly open our New Hospital Branch."

"Experience exceptional care at our state-of-the-art, 250-bedded hospital. With advanced diagnostic facilities and over a decade of expertise, our highly experienced doctors handle even the most difficult or high-risk cases. Supported by well-trained professionals, we are dedicated to serving our community with compassion and excellence."

Committed to Excellence

BEST OF BEST TREATMENT JUST AROUND THE CORNER!

Mythri Hospital Expands to Serve You Better



Key Features
- 24 X 7 Medical & Surgical Emergencies
- 24 X 7 Critical Care Team
- 24 X 7 Trauma for Accident & Emergencies
- All Medical & Surgical Specialities
- All Super Speciality services
- 24 X 7 Speciality Diagnostics
- Interventional Radiology Services
- State-of the art OT, ICU, ICCU.
- 24 X 7 CT, MRI, PET Scan.
- All major Investigations under one roof.

040 - 35 37 35 37
040 - 23 37 35 37

Email: info@mythrihospital.net
website: www.mythrihospital.net

Mehdipatnam Branch
Pillar No. 81, PVNR Expressway, Mehdipatnam, Hyderabad, Telangana 500008
M:79979 96030/ 31

Aramghar Branch
Pillar No. 318, PVNR Expressway, Aramghar X Road, Shivarampally, Hyderabad, Telangana 500052
M:79979 96002 / 03

# ఎలక్ట్రిక్ వాహనాలకు అధిక ప్రాధాన్యం

**మొదటిపేజీ తరువాయి...** అక్కడ కాలుష్యం అధికంగా ఉందన్నారు. శీతాకాలంలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందన్నారు. రోజంతా పొగమంచుతో కప్పబడి ఉంటుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం తరవున ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రిక్ ఆటోలు,ఎలక్ట్రిక్ బస్సులను ప్రోత్సహించనున్నామని తెలిపారు. సాధారణ బస్సులు, సాధారణ ఆటో రిక్షాలను ఎలక్ట్రిక్ బస్సులు, ఎలక్ట్రిక్ ఆటో రిక్షాలతో భర్తీ చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఇది మా ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యాలలో ఒకటన్నారు. కాలుష్యం అనేది భవిష్యత్తుకు సంబంధించిన సమస్య అని సాధారణంగా అనుకుంటామన్నారు. కానీ కాలుష్యం ఇప్పుడు మనపై ఉందని, మన కాలంలో, మన తరంలో, మన నగరాలు క్రమంగా జీవించలేనివిగా మారుతున్నాయని గ్రహించాలన్నారు. సంప్రదాయ కాలుష్య వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలతో భర్తీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ సందర్భంలో రాప్ ఎకో మోటార్స్ బాలకృష్ణన్ ఒక అద్భుతమైన ఆలోచనతో ముందుకు వచ్చారన్నారు. ప్రభుత్వం తరవున అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అసోసియేషన్‌గా వస్తే పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను తెలంగాణ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. ఈ సందర్భంగా సెంటర్ ఫర్ ఎనర్జీ స్టడీస్ (అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా) డైరెక్టర్ ప్రొఫెసర్ రాజ్‌కిరణ్ బిలోలికర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ వాహనాల (ఈవీ) తయారీ, విడి భాగాల రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు మద్దతుగా నిలుస్తుందన్నారు. ఈ చర్యలు ఒకవైపు ఉద్యోగ అవకాశాలను పెంచుతాయని, మరోవైపు ట్రాన్స్‌పోర్ట్ రంగంలో విద్యుత్ వాహనాలు, క్లిన్ మొబిలిటీ మార్పుల దిశగా ముందుకు నడిపిస్తాయని తెలిపారు. ఇది ప్రయాణీకులు, సరకు రవాణా కోసం విభిన్న విద్యుత్ వాహన మోడల్స్ అందుబాటులోకి వచ్చేలా చేస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా రాప్ ఎకో మోటార్స్ సీఈవో ఆర్ బాలకృష్ణన్ మాట్లాడుతూ అత్యాధునిక ఎలక్ట్రిక్ ఆటో ఈ-రాజా విస్తృత పరిశోధన, అభివృద్ధి తర్వాత రూపొందించామని తెలిపారు. 100 శాతం భారతీయ డిజైన్, భాగాలతో తయారయ్యిందన్నారు. ఇది అధిక నాణ్యతతో కూడినదన్నారు. సరసమైన ధరలో లభ్యమవుతుందన్నారు. దేశవ్యాప్తంగా మెరుగైన నెట్వర్క్‌తో అందుబాటులో ఉందన్నారు. ఇది 3+1 సీటర్ ఆటో అన్నారు. గరిష్టంగా 50 కిలోమీటర్ల వేగం నడుస్తుందన్నారు. వాహనంలో 8 కేడబ్ల్యు/150 ఏహెచ్ సామర్థ్యంతో ఉన్న బ్యాటరీని మూడు గంటల్లో పూర్తిగా చార్జ్ చేయవచ్చన్నారు. ఒక్కసారి చార్జ్ చేస్తే ఈ ఆటో 120 నుంచి 140 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని తెలిపారు. ఈ వాహనం రెండు వెర్షన్లలో, ఐదు రంగులలో లభిస్తుందన్నారు. కార్గో వెర్షన్‌ను వివిధ రకాల పిక్-అప్ వ్యాన్‌లకు అనుకూలంగా మార్చుకోవచ్చన్నారు. ఉదాహరణకు ఐస్‌క్రీమ్,కుల్ఫీ, కూరగాయలు, మాంస ఉత్పత్తులు (లైవ్ కట్, క్లీన్), బేకరీ ఉత్పత్తుల వంటి వ్యాపార అవసరాల కోసం ఉపయోగించవచ్చని తెలిపారు.

ఆధునికతతో కూడిన ఈ ఎలక్ట్రిక్ ఆటో 'మేక్ ఇన్ ఇండియా' ఆత్మను ప్రతిబింబిస్తుందని చెప్పారు. పూర్తిగా స్వదేశీ డిజైన్, భాగాలతో తయారైన ఈ వాహనం ఇప్పుడు ఉన్న పోటీ ధరలో అందుబాటులో ఉందన్నారు. బ్యాటరీని కేవలం మూడు గంటల్లో పూర్తిగా చార్జ్ చేయవచ్చన్నారు. పర్యావరణానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రయాణికులు, సరకు రవాణా అవసరాలకు అనుగుణంగా రెండు వెర్షన్లలో కలదన్నారు. కార్గో వెర్షన్ తన వినూత్నతతో ప్రత్యేకంగా నిలుస్తుందని తెలిపారు. హైదరాబాద్, చర్లపల్లి ప్రాంతంలో రాప్ ఎకో మోటార్స్ అధునాతన తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తుందని చెప్పారు. ఇది ప్రతిష్టాత్మక ఏఆర్డీ గ్రూప్ ఆధ్వర్యంలో పని చేస్తుందన్నారు. నెలకు 500 పైగా ఎలక్ట్రిక్ ఆటోలు ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉన్న ఈ యూనిట్ ఉత్పత్తి, అత్యుత్తమ ఇంజినీరింగ్‌కు కేంద్రంగా నిలిచిందన్నారు. గత ఐదేళ్లుగా ఈ కేంద్రం ప్రయాణికులు, సరకు వెర్షన్లలో లభ్యమయ్యే ఎల్3 సెగ్మెంట్ ఎలక్ట్రిక్ ఆటో రాణీను విజయవంతంగా ఉత్పత్తి చేస్తుందన్నారు. ఈ కేంద్రం ఇటీవల ఎల్5 సెగ్మెంట్ అధునాతన ఎలక్ట్రిక్ ఆటో ఈ-రాజాను పరిచయం చేయడానికి తన సామర్థ్యాలను విస్తరించిందని తెలిపారు. భారతదేశ ఈవీలు పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తూ.. స్థిరత్వం, ఆవిష్కరణలకు రాప్ ఎకో మోటార్స్ నిబద్ధతను నిదర్శనమన్నారు. ఈ- రాజా దేశ్ ఈవీ ల్యాండ్‌స్కేప్‌ను పునర్నిర్వచించటానికి సెట్ చేయబడిందన్నారు. ఈ-రాణీ (ఎల్3 వెర్షన్)కి ఏఆర్ఏఐ (ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) నుంచి ధృవీకరణ ఉందన్నారు. ఈ రాజా (ఎల్5 వెర్షన్)కి ఎన్ఏటీఆర్ఏఎక్స్ (నేషనల్ ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్స్) ధృవీకరణ ఉందని తెలిపారు. ఇవి రెండూ అత్యుత్తమ భద్రత, పని తీరు ప్రమాణాలకు సర్టిఫికెట్ పొందాయని చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనంగా.. ఇవి ప్రథమ అనుమతి లేకుండా కూడా రోడ్లపై నడపవచ్చన్నారు. ఇది సంప్రదాయ ఐసీ ఇంజిన్ ఆటోలతో పోలిస్తే గొప్ప లాభాన్ని అందిస్తుందన్నారు. ప్రస్తుత నియంత్రణల ప్రకారం, చాలా రాష్ట్రాలు పెట్రోల్, డీజిల్ ఆటోల కొత్త రిజిస్ట్రేషన్లపై కఠిన పరిమితులు విధించాయని తెలిపారు. వీటిని కేవలం ప్రస్తుత వాహనాన్ని స్క్రాప్ చేసినప్పుడే అనుమతిస్తున్నారని చెప్పారు. ఈ రాజా ఈ పరిమితులను అధిగమించిందని తెలిపారు. ఆపరేటర్లకు సులభమైన, పర్యావరణ హితమైన పరిష్కారాన్ని అందిస్తుందని చెప్పారు. శుభ్రమైన,స్థిరమైన నగర వాతావరణం కోసం సహకరిస్తుందని తెలిపారు. వినియోగదారుల సౌలభ్యం కోసం రాప్ ఎకో మోటార్స్ ప్రవేశపెట్టిన ప్రత్యేక లక్షణం దాని వినూత్న బ్యాటరీ మార్పిడి సౌకర్యం అన్నారు. ఇందులోని ప్రత్యేక ఫీచర్, బ్యాటరీ స్వాపింగ్ సదుపాయం అన్నారు. ప్రముఖ బ్యాటరీ తయారీ కంపెనీలతో వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న విస్తృత డీలర్ నెట్‌వర్క్‌లో పూర్తిగా ఛార్జ్ చేయబడిన బ్యాటరీలను అందుబాటులో ఉంచుతుందని చెప్పారు. ఈ సులభమైన స్వాపింగ్ సొల్యూషన్ ద్వారా వినియోగదారులు ఖాళీ అయిన బ్యాటరీలను కేవలం కొన్ని నిమిషాల్లో పూర్తి ఛార్జ్ చేసిన వాటితో బదలాయించుకోవచ్చని తెలిపారు. ఇందుకు అతి తక్కువ చెల్లింపు మాత్రమే ఉంటుందన్నారు. దీంతో ఈ – రాజా (ఎల్5) ఆటోల మొత్తం వ్యయంపై సుమారు 50 శాతం వరకు పెట్టుబడి తగ్గుతుందని చెప్పారు. ఈ విప్లవాత్మక బ్యాటరీ స్వాపింగ్ విధానం ఎలక్ట్రిక్ వాహన రంగంలో చవకైన ధరలు, సామర్థ్యం, స్థిరత్వానికి అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ ఎలక్ట్రిక్ ఆటో ఆధునిక రవాణాకు అత్యంత అనుకూల పరిష్కారంగా ఉంటుందన్నారు. పెట్రోల్, డీజిల్ ఆటోలతో పోల్చితే కేవలం 10 శాతం వ్యయం మాత్రమే అవుతుందన్నారు. ఎల్పీజీ, సీఎన్జీతో పోల్చినా కూడా ఈ – రాజా నిర్వహణ వ్యయం తక్కువగా ఉంటుందన్నారు. ఇది ఆపరేటర్లకు లాభాలను అందిస్తుందని తెలిపారు. పెట్రోల్/డీజిల్ ఆటోలు కిలోమీటర్ కు రూ. 5 / రూ. 4, ఎల్పీజీ/సీఎన్జీ ఆటోలు రూ.3.50 / రూ.2.50, ఈ-ఆటో రూ. 0.50 ఖర్చు అవుతుందని చెప్పారు. రాప్ ఎకో మోటార్స్ ఈ ప్రయత్నానికి అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఏఎస్సీఐ) లోని సెంటర్ ఫర్ ఎనర్జీ స్టడీస్ మద్దతు ఇస్తుంది. ఇది తెలంగాణ మొబిలిటీ వ్యాలీ (టీఎంవీ) ప్రాజెక్టును విస్తరించడానికి కృషి చేస్తుంది. తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో ముందుకు వెళ్తున్న టీఎంవీ, ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ, వినియోగాన్ని విప్లవాత్మకంగా మార్చేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. టీఎంవీ లక్ష్యాలను ఏఎస్సీఐ సమన్వయంతో అమలు చేస్తుంది. ప్రధానంగా, ఇవీ చైన్ లో పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తుంది. ఆధునిక వాహన టెస్టింగ్ ట్రాక్‌ల స్థాపన, అత్యాధునిక కాంపోనెంట్ టెస్టింగ్ ల్యాబ్‌లు, ప్రొడక్ట్ ఇంజినీరింగ్, ఆర్‌డీ యూనిట్ల అభివృద్ధి, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఉన్నాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, ఫ్లీట్ ఎలక్ట్రిఫికేషన్, వ్యవస్థపరమైన విధానాలు, నియంత్రణ చట్రాలు రూపకల్పనకు ప్రాధాన్యత ఇస్తుంది. ఈ చర్యలు ఈ-మొబిలిటీ స్వీకరణ, మౌలిక వసతుల విస్తరణ ను వేగవంతం చేయడంలో కీలకంగా ఉంటాయి.

**రాప్ ఎకో మోటార్స్ గురించి :** రాప్ ఎకో మోటార్స్ 2019 అక్టోబర్ 23న స్థాపించబడింది. ఇది బ్యాటరీ ఆధారిత ఎలక్ట్రిక్ వాహనాల ప్రముఖ తయారీదారుడు. హైదరాబాద్‌లోని చర్లపల్లిలో ఉన్న అధునాతన తయారీ యూనిట్ ద్వారా నెలకు 500 పైగా వాహనాలను ఉత్పత్తి చేస్తుంది. సంస్థ ప్రధానమైన ఎల్3 మోడల్ 'ఈ-రాణీ', పూనెలోని ఏఆర్ఏఐ, మానేసర్‌లోని ఐసీఏటీ నుంచి ధృవీకరించబడింది. ఇది ప్రయాణికులు, సరకు రవాణా, ఐస్‌క్రీమ్ విక్రయం, లైవ్ కట్-అండ్ క్లీన్ సేవలు, బేకరీ డెలివరీ వంటి ప్రత్యేక అవసరాలకు నమ్మదగిన ఎంపికగా నిలిచింది. ఎల్5 విభాగంలో విస్తరిస్తూ రాప్ ఎకో మోటార్స్ ఇటీవల 'ఈ రాజా' ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ ఆటో ప్రయాణికులు, సరకు రవాణా వేరియంట్లలో ప్రవేశపెట్టింది. ఇది ఎన్ఏటీఆర్ఏఎక్స్ ధృవీకరణ పొందింది. అనేక రాష్ట్రాల్లో విస్తరించిన పంపిణీ నెట్‌వర్క్ ద్వారా రాప్ ఎకో మోటార్స్ చౌకైన, పర్యావరణ హితమైన రవాణా పరిష్కారాలను భారతీయ అవసరాలకు అనుగుణంగా అందించడంలో ముందుంటుంది. ఆటోమోటివ్ తయారీలో రెండు దశాబ్దాల అనుభవం కలిగిన ప్రసిద్ధ ఏఆర్‌డీ గ్రూప్ అనుబంధ సంస్థే ఈ రాప్ ఎకో మోటార్స్..

## వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్ మేజర్ న్యూస్ : వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారంతోపాటు అసోసియేషన్ అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శనివారం దుండిగల్ గండిమైసమ్మ మున్సిపాలిటీ పరిధిలోని డి పోచంపల్లిలోని సురక్ష గ్రీన్ మెడోస్ కల్చరల్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు శంభీపూర్ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సంధర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులంతా ఐకమత్యంగా ఉంటూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సురక్ష గ్రీన్ మెడోస్ కల్చరల్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు వేణు గౌడ్, జనరల్ సెక్రెటరీ శ్రీరాములు, ఉప అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ హేమంత్ రెడ్డి, సుధాకర్ గౌడ్, సాంబశివ రావు, అమర్నాథ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### నేడు కార్తీక వన భోజనం

## వివాహ పరిచయ వేదిక కార్యక్రమం

**మొదటిపేజీ తరువాయి...** కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 9.30గంటలకు శ్రీ విఘ్నేశ్వర, శ్రీ చౌడేశ్వరి అమ్మ వారి పూజ, 10 గంటలకు నుండి 12 గంటల వరకు వధూవరుల ఫోటో ప్రదర్శన, పరిచయ వేదిక 12.00 గంటలకు ముఖ్య అతిథులచే జ్యోతి ప్రజ్వలన, సన్మానములు, 1.30 గంటల నుండి 2.30 గంటల వరకు బోజన విరామం, 2.30 గంటల నుంచి తిరిగి వధూవరుల ఫోటో ప్రదర్శన, పరిచయ వేదిక కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగుతుందని ఈ సందర్భంగా చైర్మన్ పడాల వీర బద్రరావు వివరించారు. ఇట్టి కార్యక్రమములకు కుల బాంధవులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన వినమ్రముగా కోరుతున్నట్లు తెలిపారు.

### నేడు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో వన భోజనాలు, శ్రీ రమా సహిత సత్యనారాయన స్వామి వ్రతములు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆర్య వైశ్య సంఘం, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ ఆదివారం కార్తీక మాస వన బోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు తడకమళ్ల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి విట్టా వెంకటేశ్వర్లు, కోశాధికారి నంబూరు జోషి శ్రీనివాస్, ఆలయ కమిటి అధ్యక్షులు వేముల జయరాములు, ప్రధాన కార్యదర్శి అల్లాడి లక్ష్మినారాయణ, కోశాధికారి గుంతా వెంకటస్వామిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కార్తీక మాస విశేస కార్యక్రమాలతో పాటు సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతములు, వన బోజనములు జరుగుతాయని వారు వెల్లడించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

హయత్ నగర్, మేజర్ న్యూస్: పురుగుల మందు తాగి వచ్చి ఆత్మహత్య పాల్పడిన ఘటన శనివారం మనసురాబాద్ లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేటకు చెందిన యానాల గంగాధర్ రెడ్డి ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిస అయ్యాడు. గత పది రోజుల నుండి బాలనగర్ లో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. శుక్రవారం రాత్ర మన్సూరాబాద్ కి వచ్చి సమీపంలో ఉన్న సాయిబాబా ఆలయానికి వెళ్లి పురుగుల మందు తాగాడు. శనివారం ఉదయం గమనించిన ఆయన బామ్మర్ది రాకేష్ రెడ్డి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతోనే తన తండ్రి సూసైడ్ చేసుకున్నాడని కొడుకు యానాల హేమంత్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.





## శరణు ఘోషతో మారుమోగిన నిజాంపేట



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అయ్యప్ప స్వాముల భజన కీర్తనలతో నిజాంపేట ప్రాంతం మారుమోగింది. మణికంఠునికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. తీరొక్క పూలతో అలంకార ప్రియున్ని అందంగా ముస్తాబుచేశారు. మరో వారం రోజుల్లో కార్తీక మాసం ముగుస్తుండడంతో అ



య్యప్ప మాలదారులు శనివారం ఇళ్ల వద్ద పడిపూజలు ఏర్పాటు చేసుకోవడంతో నిజాంపేట్ కాలనీలు అయ్యప్ప స్వాముల భజనలతో మార్మోగిపోయాయి. మల్లన్న గుడి వ్యవస్థాపక ఏనుగుల వారి కుటుంబసభ్యులు మాధవరెడ్డి నివాసంలో జరిగిన మహాపడిపూజకు స్థానికులు అయ్యప్ప స్వాములు పాల్గొని పడిపూజ నిర్వహించారు. పూజ అనంతరం అన్నప్రసాదం స్వీకరించారు. పూజలో పాల్గొన్నవారిలో ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి స్వామి, ఏనుగుల శ్రీనివాసరెడ్డి, అభిషేక్ రెడ్డి అయ్యప్ప ఆలయ చైర్మన్ కొలను చంద్రశేకర్ రెడ్డి స్వామి, రామాలయం చైర్మన్ కొలను శ్రీనివాసరెడ్డి స్వామి , అభయాంజనేయ ఆలయ చైర్మన్ ధనరాజ్ యాదవ్ స్వామి, సాయిబాబా ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ఏనుగుల రాజశేఖర్ రెడ్డి, ఇతర గ్రామ ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రశ్నార్థకంగా మారుతున్న పెద్ద పిల్లల దత్తత



- దత్తత ప్రక్రియను సరళతరం చేయాలి
- దత్తత విభాగంలో పనిచేయడం దేవుడిచ్చిన వరం
- భావనా సక్సేనా (ఐపీఎస్), అనితా రామచంద్రన్ (ఐఏఎస్)

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: పిల్లలను దత్తత తీసుకోవాలి అనుకున్నవారు పెద్ద పిల్లలను దత్తత తీసుకోవాలని, 95 శాతం మంది చిన్న పిల్లలను దత్తత తీసుకోవడానికి ముందుకు వస్తున్నారని దీంతో పెద్ద పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని కారా సీఈవో అండ్ మెంబర్ సెక్రటరీ భావనా సక్సేనా (ఐపీఎస్), మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి అనితా రామచంద్రన్ (ఐఏఎస్) అన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, తెలంగాణ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడలోని నిమ్స్‌మే ఆడిటోరియంలో శనివారం జరిగిన ఇంటర్నేషనల్ అడాప్షన్ మంత్ సెలబ్రేషన్స్ (అడాప్షన్ ఆఫ్ ఓల్డ్ చిల్డ్రన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన భావనా సక్సేనా, అనితా రామచంద్రన్ మాట్లాడుతూ పెద్ద పిల్లల దత్తత ప్రక్రియ విషయమై ప్రజల్లో అవగాహన పెంచేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. దత్తతకు లీగల్ ప్రాసెస్‌ను మాత్రమే అనుసరించాలని, ఈ దత్తత ప్రక్రియను సరళతరం చేయాటానికి ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. దత్తత విభాగంలో పనిచేయడం దేవుడిచ్చిన వరంలా భావించి అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని వారు సూచించారు.

**సమయానికంటే ముందే ప్రాసెస్ పూర్తి చేస్తున్నాం...**

సెంట్రల్ అడాప్షన్ రీసోర్స్ అథారిటీ వారు నిర్ణయించిన సమయానికంటే ముందుగానే అన్ని రకాల ప్రాసెస్ పూర్తి చేస్తున్నామని ఈ దత్తత ప్రక్రియను మరింత సరళతరం చేయాల్సిన అవసరం ఉందని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, హైదరాబాద్ డైరెక్టర్ కాంతి వెస్లీ అన్నారు. పెద్ద పిల్లలు దత్తతకు వెళ్లేలాగా పిల్లలకు, ప్రజలకు తగిన కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. బాలల సంరక్షణ కేంద్రాల్లో ఉన్న పిల్లల సంఖ్య తగ్గించాలంటే అర్హత ఉన్న పిల్లలను దత్తతకు ఇచ్చేయాలని ఆమె సూచించారు.

**కారా చ ట్టాల్లో మార్పులు తీసుకు రావాలి....**

పిల్లలను దత్తత తీసుకోవాలంటే సుమారు మూడు సంవత్సరాలు అవుతుందని చాలామంది ఇబ్బంది పడుతున్నారని, ఇందుకోసం వారు ఇతర మార్గాలను వెతుకుతున్నారని, దీంతో దత్తత ప్రక్రియలో అక్రమాలు పెరిగిపోతున్నాయని పలువురు అధికారులు విచారం వ్యక్తం చేశారు. అదేవిధంగా హామా, కారా చట్టాల్లో మార్పులు తీసుకు రావాలని, అందరూ చిన్న పిల్లలనే దత్తత తీసుకోవటానికి ముందుకు వస్తున్నారు, దీంతో చాలామంది పెద్ద పిల్లలకు భవిష్యత్తు లేకుండా పోతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల పెద్ద పిల్లలను కూడా దత్తత తీసుకోవాలని తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు అపర్ణ, అంజన్‌రావు, రీజినల్ జాయింట్ డైరెక్టర్ మోతి తదితరులు తెలిపారు.

**విదేశాలకు దత్తతకు వెళ్లేవారికి వెంటనే పాస్‌పోర్ట్ అందేవిధంగా కృషి....**

విదేశాలకు దత్తతకు వెళ్తున్న వారికి వెంటనే పాస్ పోర్ట్ అందేవిధంగా ఎంబసీలో అవసరమైన డాక్యుమెంట్స్ అన్నీ వెంటనే ఇప్పించటానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని స్నేహజా జొన్నలగడ్డ (ఐఎఫ్ఎస్) అన్నారు. పెద్ద పిల్లలను కూడా దత్తత తీసుకోవాలని అప్పుడే వారి జీవితాల్లో వెలుగు నింపిన వారమవుతామని ఆమె కోరారు.

**పెద్ద పిల్లల దత్తతపై పోస్టర్ ఆవిష్కరణ...**

ఈ సందర్భంగా అడాప్షన్ ఆఫ్ ఓల్డర్ చిల్డ్రన్‌కు సంబంధించిన పోస్టర్‌ను, హ్యాండ్ బుక్‌ను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాల చైల్డ్ వెల్ఫేర్ కమిటీల చైర్ పర్సన్స్, జిల్లాల బాలల సంరక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చందాబాగ్‌లో పగిలిన వాటర్ పైప్ లైన్

## మరమ్మత్తు పనులు పూర్తి చేసే వరకూ

## ఈ కలుషిత నీరు తాగకండి : బీఆర్ఎస్ నేత అమీనుద్దీన్



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని చందాబాగ్ లో శనివారం వాటర్ పైప్ లైన్ పగిలిపోయింది. స్థానికులు ద్వారా సమాచారం అందుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అమీనుద్దీన్, ఎస్ కె బాబా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే వారు, ఈ పైప్ లైన్ పగిలి పోవడం వల్ల సమీపానే ఉన్న డ్రైనేజీ నీరు దీనిలోకి చేరి వాటర్ కలుషితమవుతుందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని జలమండలి అధికారులకు సమాచారం అందచేశారు. దీంతో సంబంధిత సిబ్బంది సకీర్ అహ్మద్, ఐలయ్య వచ్చి పగిలిన పైప్ ను పరిశీలించి తమ ఉన్నతాధికారుల దృాష్టికి తీసుకుని వెళ్ళి సమస్య పరిష్కారం చేస్తామన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ...14 ఎంఎం దయా పైప్ లైన్ ద్వారా ఎంజే కాలనీ నుంచి చందా బాగ్ మీదుగా పాత మౌలాలి, సాధుల్లా నగర్, భరత్ నగర్, షఫీ నగర్ ,ఆర్టీసీ కాలనీ తదితర ప్రాంతాలకు నీటి సరఫరా జరుగు తుందని తెలిపారు. చందాబాగ్ వద్ద వాటర్ పైపులైన్ పగిలి పోవడంతో సమీపానే ఉన్న డ్రైనేజీ నీళ్లు చేరి కలుషితమవుతుందని, మరమ్మత్తు పనులు పూర్తి అయ్యేంత ఈ నీటిని ప్రజలు తాగవద్దని సూచించారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః టీ నగర్ కాలనీ నుంచి ఎల్లారెడ్డి కాలనీ, పవనగిరి కాలనీ ఫేస్-2, ఎల్లారెడ్డి కాలనీ పేజ్-2 ట్రంక్ లైన్ సీసీ రోడ్డు, ఎల్లారెడ్డి కాలనీ ఫేస్-1 లింక్ రోడ్ల అభివృాఎద్ధి పనులను ఆయా కాలనీ వాసులతో కలిసి స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాంపులు ట్రీ ప్లాంట్లు తొలగించి విశాలమైన సుందరమైన సీసీ రోడ్డు నిర్మాణానికి సహకరించిన కాలనీ వాసులను అభినందించారు. సుమారు రూ.50 లక్షల పై చిలుకు నిధులతో జరుగుతున్న అభివృాఎద్ధి పనులతో పలు కాలనీల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని, పవనగిరి కాలనీ ఫేస్-2 రోడ్ నెంబర్ 11 శివాలయం లింక్ రోడ్, మిగిలిన సీసీ రోడ్ పనులను త్వరలో పూర్తి చేయిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కృాఎష్ణాగౌడ్, ఎల్లారెడ్డి కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, జీఎస్ చాపల నర్సింహా, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, సందీప్, నాగేశ్వరరావు, లక్ష్మణ్, నాయకులు పాతూరి శ్రీధర్ గౌడ్, సాయిరాం గౌడ్, జయతేజ, కడారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాపు, తెలగ, బలిజ, ఒంటరి సంఘం కార్తీక మాస వన భోజనాలు



- కుల బాంధవులు పెద్ద ఎత్తున హాజరు కావాలి
- స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని కాపు భవన్ ప్రాంగణంలో కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమం జరుగుతుందని కుల బాంధవులు కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున హాజరై ఉత్సవాన్ని జయప్రదం చేయాలని స్ఫూర్తి సేవా సమితి అద్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాలలో భాగంగా ఉదయం 10. 30 గంటల నుండి తులసి, ఉసిరి, గోమాత పూజలు, ఉదయం 11.00 గంటలకు తులసి చెట్టు దగ్గర దీపారధన, 11.30 గంటలకు సభా కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. మధ్యాహ్నం విందు కార్యక్రమం, 3.30 గంటల నుండి అల్పాహారం పిల్లలకు, మహిళలకు క్రీడా కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. స్థానిక బాల బాలికలచే సాంస్కృతి కార్యక్రమాలు జరుగుతాయని సంజయ్‌కుమార్ వివరించారు.

# చంద్రమౌనేష్ సంస్మరణలో 'భక్తిరంజని'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ःసుస్వర సుగుణ కళాభారతి ,రవిమన్యు ఆర్ట్స్ నిర్వహణలో కళాభారతి సిటీకల్చరల్‌సెంటర్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో సినీసంగీత విభావరి జరిగింది.నిర్వాహకుడు రవిమన్యు తనయుడు కుందనం చంద్రమౌనేష్ ద్వితీయ వర్ధంతి ని పురస్కరించుకుని కార్తీక మాస భక్తిరంజని శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహించారు.చిన్నారులు లవకుశ లోని పాటలను పాడి అబ్బురపరిచారు.ప్రధానగాయని రామలక్ష్మి ఆధ్వర్యంలో భక్తిపాటలను గాయనీ గాయకులు ఆలపించారు.మనోహర్ యాంకరింగ్ నిర్వహించారు.చంద్రమౌనేష్ వ్యక్తిత్వం, మంచి మనసును గాయనీగాయకులు కీర్తించారు. గుర్తుచేసుకున్నారు.

# కాప్రా డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్ స్వర్ణరాజ్



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి శనివారం డివిజన్ లోని నిర్మల్ నగర్,సప్తగిరి కాలనీ,ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ కాలనీలలో పర్యటించారు. ఈ సందర్బంగా నిర్మల్ నగర్ కాలనీలోని మహిళా భవన్ లో నూతన బోరు డ్రిల్లింగ్ పనులను ఆయన ప్రారంభించారు. సప్తగిరి కాలనీలోని పార్క్ అభివృాఎద్ది ,సుందరీకరణ పనులను పరిశీలించారు. అనంతరం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ కాలనీ వాసులతో సమావేశమై కాలనీలో నెలకొన్న డ్రైనేజీ వ్యవస్థ సమస్యను త్వరలో పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నగర్,సప్తగిరి కాలనీ,ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ కాలనీల ప్రతినిధులు,కాంగ్రేస్ నాయకులు పవన్ కుమార్,పడమటి మల్లారెడ్డి,సంతోష్ చారి,రిజ్వాన్ ఖాన్,సత్యనారాయణ,జిహెచ్ ఎంసి జవాన్ కృాఎష్ణ,శానిటేషన్ సిబ్బంది పాల్గోన్నారు.

# గ్యార్వి ఉత్సవంలో చిన్న శ్రీశైలం యాదవ్ కుటుంబ సభ్యులు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి ఉత్సవం అని జుబ్లీహిల్స్ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్, రమేష్ యాదవ్, నవీన్ యాదవ్, వెంకట్ యాదవ్ పేర్కొన్నారు. గ్యార్వి ఉత్సవం లో భాగంగా కృాఎష్ణ కాంత్ పార్క్ సమీపం లో కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ సామరస్యంగా జరువుకునే వేడుక గ్యార్వి ఉత్సవం అని అన్నారు. ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో,శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమం లో చిన్న శ్రీశైలం యాదవ్, రమేష్ యాదవ్, నవీన్ యాదవ్, వెంకట్ యాదవ్, రాజు, ప్రవీణ్ యాదవ్, సాయి యాదవ్, నరేష్ యాలాల, వసీం, జాఫర్, శ్రీకాంత్ యాదవ్, నర్సింగ్ యాదవ్, ఖలీద్, జాని, రహీం, దస్తగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఈదమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః నాగోల్ దోబీఘాట్ లోని ఈదమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు ముగిశాయి. వైభవంగా నిర్వహించిన ఈ ఉత్సవాలకు శనివారం స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దోబిగాట్ ప్లాంటును, కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ ను పరిశీలించారు. అక్కడి సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. నిధుల కొరతతో సగంలో ఆగిపోయిన, కాంపౌండ్ వాల్, కమ్యూనిటీ హాల్ పూర్తి చేస్తామని, సీసీ రోడ్డు పనులు, ప్లాంటు అభివృాఎద్ధికి తన వంతు కృాఎషి చేస్తానని అన్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులను స్థానిక పూర్తి చేయాలని సూచించారు. దోబీఘాట్లోని సమస్యల పైన బొడ్డుపల్లి కృాఎష్ణ, బి.చుక్కయ్య, బి.సహదేవు ఎంపీకి వివరించారు. కార్య క్రమంలో స్థానిక సీనియర్ బీజేపీ నాయకులు చింతల సురేందర్ యాదవ్, రజక వృాఎత్తిదారులు, రజక సంఘం నాయకులు, రమేష్, మధు, మహేందర్ నాథ్, భరత్ కుమార్, వినయ్ కుమార్, కార్తీక్, సూరి, లక్ష్మి, రాదా, శ్వేత, బాల మణి, భాగ్యలక్ష్మి, ప్రియ, అఖిల, వైష్ణవి, సత్యశ్రీ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బిర్లా రంగాల అరెస్టుకు రంగం సిద్ధం

**• పార్టీ ఫిరాయింపులకు ఆజ్యం పోసింది కేసీఆర్ చేసిన పాపం గోచిలో పెట్టుకొని కాశీకి పోయినట్టుగా కేసీఆర్, బీఆర్ఎస్ నేతల పనితీరు • డీసీసీ అధికార ప్రతినిధి బొంగు వెంకటేశ్ గౌడ్**



హయత్ నగర్, మేజర్ న్యూస్‌: బిర్లా రంగాల అరెస్టు రంగం సిద్ధమైందని మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కేటీఆర్లను ఉద్దేశించి డీసీసీ అధికార ప్రతినిధి బొంగు వెంకటేశ్గౌడ్ అన్నారు. శనివారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఆటో నగర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై బీఆర్ఎస్ నేతలు హైకోర్టులో వేసిన కేసు కొట్టివేత తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. అనర్హతపై సర్వ అధికారం స్పీకర్కు ఉంటాయని కోర్టు తేల్చి చెప్పిందని అన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు మేము ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందని ఇష్టానుసారంగా సంతలో పశువులను కొన్నట్టు ఎమ్మెల్యే, ఎంపీలను కొనుగోలు చేసింది మీరు కాదా అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ని ప్రశ్నించారు. ప్రభుత్వాలను నడిపించే పెద్దలకు పాలనాపరంగా హుందాతనం ఉండాలన్నారు. ప్రభుత్వం నడపాలంటే పునర్నిర్మాణంకోసం పిరాయింపులు చేసుకోవచ్చని నిసిగ్గుగా అప్పుడు మాట్లాడిన కేసీఆర్ రెండుసార్లు ప్రజలు మంచి మెజార్టీతో గెలిపిస్తే పాలన చేతగాక ప్రతిపక్షం ఉంటే మా పప్పులు ఉడకవని ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యే, ఎంపీలను కొనుగోలు చేసి బీఆర్ఎస్లో చేర్చుకున్నప్పుడు ఎక్కడ పోయింది మీ సంస్కారాఎతి అని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన దిశగా అడుగులు వేస్తూ ముందుకు వెళ్తుందని, ఇందిరమ్మ కలలుగన్న రాజ్యాన్ని రేవంత్ రెడ్డి రోజుకు 16 గంటలు పనిచేస్తూ తమ సహచర మంత్రులతో పనిచేయిస్తూ, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తు 100 రోజుల్లోనే 2లక్షల లోపు ఉన్న రైతుల రుణ మాఫీ చేసి చూపించాడన్నారు. విద్యార్థులకు టీచర్, పోలీసు కొలువులు, గ్రూపు 1, గ్రూపు2, గ్రూపు 3, ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి ప్రజా పాలన దిశగా అడుగులు వేస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృఎద్ధి చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అడుగడుగునా అడ్డువుల్ల వేసి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఉద్యమకారులకు మ్యానిపెస్టోలో చెప్పిన విధంగా పూర్తిగా న్యాయం జరుగుతుందన్నారు. రాహుల్ గాంధీ చెప్పిన విధంగా బీసీల ఆర్థిక స్థితిగతులు మారాలంటే బీసీల కులజనగణన చేయాలని బీసీల జీవన ప్రమాణాలు పెంచాలని, బీసీలకు 50శాతం రిజర్వేషన్ల సీలింగ్ విధానాన్ని ఎత్తివేయాలని అనడం హర్షించదగిన విషయమన్నారు. అదేవిధంగా ప్రతి మంగళ, శుక్ర వారాల్లో రాష్ట్రంలో ఎలాంటి సమస్యలు ఉన్నా మీరు అర్జీపెట్టుకోవచ్చని, ప్రగతి భవన్ గోడలు బద్దలు కొట్టి జ్యోతిబాపూలే భవన్ గా నామకరణం చేసిన విధానాన్ని, పాలన పనితీరును మెచ్చి బీఆర్ఎస్ నాయకులు పార్టీలు మారుతున్నారని చెప్పారు. పదేండ్ల పాటు అధికారం అప్పజెప్పితే పాలన చేతగాక రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి పార్టీ పిరాయింపులకు ఆజ్యంపోసింది కల్వకుంట్ల కుటుంబం కాదా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీల నాయకులను క్యాబినెట్లో చేర్చుకొని నైతిక విలువలను కాళేశ్వరంలో కలిపింది మీరు కాదాని మండిపడ్డారు. పార్టీలకు పార్టీలకు వీలినం చేసుకొని అధికారం పోయిన తర్వాత రాజ్యాంగం, న్యాయస్థానాలు ఇప్పుడు గుర్తు వస్తున్నాయా అంటూ ధ్వజమెత్తారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ దుఖానం బందు కావడం కాయమని బిర్లా, రంగాలు చర్లపల్లి జైలుకు పోవడం కాయమని కేసీఆర్, కేటీఆర్ లను ఉద్దేశించి అన్నారు. ఈ ప్రెస్మీట్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి,కొండాపూర్ డివిజన్‌లలో సమస్యలను పరిష్కరించాలి

### జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డికి బీజేపీ శ్రేణులు వినతి

కొండాపూర్,మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ డివిజన్, శేరిలింగంపల్లి డివిజన్ లలో రోడ్లు, డ్రైనేజీ సరిగా లేక, అక్రమ కట్టడాల వలన ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు రోడ్లు వేయకుండా అడ్డుకుంటున్నారని, కొన్ని డివిజన్ల రోడ్లు చాలా వరకు పాడైపోయాయని అలాంటి కాలనీలలో రోడ్లు వేయాలని, రోడ్లపై, ఖాళీ స్థలాలలో అక్రమంగా పుట్టుకొస్తున్న వ్యాపార సముదాయాలను అరికట్టాలని, అలాగే అక్రమంగా అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనాలు కట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జోనల్ కమిషనర్ స్పందిస్తూ తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, డివిజన్



అధ్యక్షుడు ఆంజనేయులు సాగర్, సీనియర్ నాయకులు వసంత్ కుమార్ యాదవ్, రాజేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కుల వృత్తులు-కుల సంఘాల ఇబ్బందులు -

# సమస్యలు సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తాం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన బహిరంగ విచారణ కార్యక్రమంలో జిల్లాలోని బి.సి. సామాజీక ,విద్యాపరమైన,స్థితిగతులు వారికి కావల్సిన అవకాశాలు పలు అంశాలపై ఇచ్చిన సూచనలు,సలహాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని రాష్ట్ర బి.సి. కమీషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. శనివారం హైదరాబాద్ జిల్లా కలెక్టరే




ట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన బహిరం గ విచారణ అనం తరం హైదరా బాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తోకల్సి పత్రిక విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భం గా బి.సి. కమీషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ విచారణలో వివిధ కుల సంఘాలు,వ్యక్తులనుంచి 90 దరఖాస్తులు అందాయని ఆయన తెలిపారు. కమీషన్ ఇప్పటికే ఉమ్మడి 9 జిల్లాలో పర్యటనలు చేసి,చివరిగా హైదరాబాద్ జిల్లాలో కమీషన్ బహిరంగ విచారణ చేపట్టామని ఆయన చెప్పారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో అన్ని వర్గాల ప్రజలు చురుకుగా పాల్గొని సమాచారం అందించుటవల్ల ఇప్పటివరకు రాష్ట్రం మొత్తంలో 87.1 శాతం సర్వే జరిగిందని, జి.హెచ్.ఎం.సి.లో 65.4 శాతంపైగా సర్వే జరిగిందన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నోడల అధికారిగా సమగ్ర కుటుంబ సర్వేలో క్రియాశీలక పాత్రను పోషించారని,బి.సిల్లో ఏక్కువ కులాల్లో ఆధిపత్యం ఉందని,ఉప కులాలకు ఆదిశగా ప్రాధాన్యత కల్పించాలని కుల సంఘాల సభ్యులు వివరించారు. అన్ని రంగాల్లో బి.సి.ల అభ్యున్నతికి చేపట్టే పలు అంశాలపై కమీషన్ అన్ని జిల్లాల వారిగా నివేదికలు సిద్ధంచేసి ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. రజక,ఆరె కటిక,వడ్డెర,గంగపుత్ర,సాయి బ్రాహ్మణ,అలాగే ముస్లీంలు పలు సమస్యలపై ఆలాగే గతంతో 26 కులాల రద్దు తిరిగి పరిశీలన చేసి,న్యాయం చేయాలని కుల సంఘాల నాయకులు ఆర్జీలను అందించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కమీషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, బాలలక్ష్మి రంగు,తిరుమలగిరి సురేందర్, ప్రత్యేక అధికారి సతీష్‌కుమార్,అదనపు కలెక్టర్ రెవెన్యూ ముకుందరెడ్డి,డి.ఆర్.ఓ.వెంకటాచారి, హైదరాబాద్,సికింద్రాబాద్ డివిజన్ల ఆర్డీవోలు కె. రామకృష్ణ,సాయిరాం, బి.సి. సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్య సాయి జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్; భగవాన్ శ్రీ సత్యసాయి జన్మదిన వేడుకలు ఏఎస్ రాజు నగర్ లోని కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. భక్తులు ఈ సందర్భంగా సత్యసాయిబాబా ప్రతిమకు పూలమాలు వేసి ఘనంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలో సనాతన హిందూ ధర్మం కోసం ఎనలేని సేవలు అందించిన భగవాన్ సత్యసాయి బాబా బోధనలు సమాజానికి ఎంతగానో దోహదపడ్డాయని కొనియాడారు. ఒకవైపు భక్తి మార్గం చూపుతూనే సేవా తత్పత్తితో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ప్రజలకు నిరంతరం సేవలందించాలన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలతో ప్రతి ఒక్కరు ముందుకు సాగి సనాతన ధర్మాన్ని పాటిస్తూ సమాజానికి నిస్వార్థంగా సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా సేవకులు వాసుదేవ రెడ్డి, ఎర్రబెల్లి సతీష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి యుపిఎస్సీ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ మెయిన్ పరీక్షలు

### డిఆర్ఓ వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: నవంబరు,24వ తేది ఆదివారంనుంచి డిసెంబర్,1వ తేది వరకు నిర్వహించు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ మెయిన్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి అధికారులను ఆదేశించారు. శనివారం డి.ఆర్.ఓ. ఛాంబర్‌లో యు.పి.ఎస్. డైరెక్టర్ మనెజ్ దేహూరితోకల్సి లోకల్ ఇన్స్పెక్టింగ్ అధికారులు,వెన్యూ సూపర్‌వజర్లు, రూట్ ఆఫీసర్లు,పరీక్ష నిర్వహణ అధికారులతో యు.పి.ఏస్సీ ఏర్పాట్లపై నిర్వహించిన కో-ఆర్డినేషన్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదినుంచి డిసెంబర్,1వ తేదివరకు జరుగు యుపిఎస్సీ ఫారెస్ట్ సర్వీస్ మెయిన్ పరీక్షలను ప్రశాంతంగా జరిగేలా చూడాలనిఆయన చెప్పారు. పరీక్ష కేంద్రంలో నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని, టిజిఎస్‌పిడి.సి.ఎల్.ను తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. టి.ఎస్.ఆర్టీసిని,ఏ.ఎన్.ఎం.,ఫస్ట్ ఏయిడ్ మెడికల్ కిట్‌ను,శానిటేషన్‌ను ఏర్పాటు చేయాలని డి.ఎం.హెచ్.ఓ.ను ఆదేశించారు. పరీక్ష కంఏద్రంవద్ద జామర్ ఏర్పాటు చేయాలని,పరీక్షలు ఉదయం 9.00 గంటలనుంచి మధ్యాహ్నం 12.00 గంటలవరకు,మధ్యాహ్నం 2.30 గంటలనుంచి సాయంత్రం 5.30 గంటలవరకు రెండు షిఫ్ట్‌ల్లో జరుగుతాయన్నారు. ఈ పరీక్షకు 222 అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని, అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి 30 నిమిషాలకు ముందే చేరుకోవాలని,సెల్‌ఫోన్,క్యాలిక్యూలేటర్‌తోపాటు ఏలాంటి ఏలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. ఓరిజినల్ హాల్ టిక్కెట్,గుర్తింపు కార్డు తీసుకుని రావాలని,పరీక్ష కేంద్రం నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాల,వద్ద ఏలాంటి క్లాక్ రూమ్ ఉండదని,అభ్యర్థులు ఏవరుకూడా బ్యాగులు, సెల్‌ఫోన్లు ఏలాంటి వస్తువులు కేంద్రంనకు తీసుకురావద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో యుపిఎస్సీ డైరెక్టర్ మనోజ్ దేహూరి, బల్దియా, వైద్య శాఖ,ఆర్టీసి శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటున్న బీఆర్ఎస్‌కు బుద్ధి చెబుతాం

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్రంలో జరుగుతున్న అభివృాఎద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెబుతామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తున్నామని అన్నారు. ఈ మేరకు ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ.. పచ్చకామెర్లు వచ్చిన వాళ్ళకి లోకమంతా పచ్చగానే ఉంటదనే విధంగా, కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి ఫార్మా కంపెనీలకి కొడంగల్ భూములు కట్టబెడుతున్నాడని ప్రజలను నమ్మించేందుకు బీఆర్ఎస్ నాయకులు పడుతున్న తిప్పలు నవ్వు తెప్పిస్తున్నాయ న్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొడుకుకి డ్రగ్ దందా, కూతురికి మద్యం దందా, అల్లుడికి ప్రాజెక్టుల దందా, మరో కొడుకుకి భూముల దందా అప్పచెప్పి నట్లుగానే ఇతరులు కూడా చేస్తారను కోవడం అవివేకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చు కుంటూ ఏడాది కాలాన్ని ముగించుకున్న విజయవంతమైన పాలనను తట్టుకోలేక వారు తమ అక్కసును ఫార్మా కంపెనీ భూముల పేరిట వెళ్లగట్టడం సిగ్గుచేటు అన్నారు. అసెంబ్లీలో ఘోర పరాజయం, పార్లమెంటులో సున్నా సీట్లకు పరిమితం చేసిన వారికి బుద్ధి రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. మామ అల్లుళ్ళు ఇంకా వారి కల్లబొల్లి మాటలతో ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తే తెలంగాణ నుంచి ప్రజలు తరిమి కొడతారని హెచ్చ రించారు. ముందు కుటుంబ సభ్యులపై వస్తున్న అవినీతి ఆరోపణలు, చట్ట ఉల్లంఘనలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అరెస్టులనుంచి తప్పించుకునేందుకే వారు మూకుమ్మడిగా లేనివి ఉన్నట్లుగా ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ నాయకుల ఐక్యతను తట్టుకోలేక , ఏదో జరిగిపోతుందంటూ రోజు పిల్లి మొగ్గలేస్తున్నారని అన్నారు. బిల్లా రంగాలు రేవంత్ రెడ్డి రాజకీయాల్లో ఉన్నంతకాలం వారికి కుటుంబానికి అధికారం కలగానే మిగిలిపోతుందనే విషయం గుర్తుంచు కోవాలని హెచ్చరించారు. మరో మారు రేవంత్ రెడ్డి కుటుంబం పై ఎటువంటి ఆరోపణ చేసిన తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గ్రహించాలని ఆయన అన్నారు.

# 'అందాల దీవులలో మా యాత్ర' ట్రావెలాగ్ పుస్తకావిష్కరణ

## సప్తసముద్రాలు చూసిన రచయిత్రి డా.నోముల నర్మదారెడ్డి!




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ :'అందాల దీవులలో మా యాత్ర' (ట్రావెలాగ్),రచన డాక్టర్.నోములనర్మదారెడ్డి పుస్తక ఆవిష్కరణ 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సులో జరిగింది. ఖతార్ దేశంలోని దోహ వేదికగా ఈ సదస్సు జరిగింది. వంగూరి ఫౌండేషన్ అధ్యక్షులు వంగూరి చిట్టెన్‌రాజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు..మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్,జొన్నవిత్తుల రామలింతేశ్వరరావు, వైవీయస్ చౌదరి పాల్గొన్నారు.ఈ పుస్తక విశేషాలను నర్మదారెడ్డి ఈ విధంగా తెలిపారు.గల్లపోగోస్ 25సార్లు శాస్త్రవేత్త డార్విన్ వెళ్ళిన దీవి,ట్రాంసో నార్వే320దీవులు ఉన్నాయి ఇక్కడ.ఫిజ్జి-300దీవులు ఉన్నాయి ఇక్కడ ఒకప్పుడు నరమాంసభక్షకులు ఉండేవారు. హవాయి దీవులు ఇవి 7,హైథీ మొదటి స్వతంత్రదే శం ,కరేబియన్‌దీవుల్లో ఉంది.తాహిథీ 1000ద్వీపాల సమూహం నల్లటి ఇసుక రే ణువులు, ఒక్కడే పోలీసు మొత్తం దేశానికి!అంటార్టికా -డిసెప్షన్ దీవి,కింగ్ జార్జిదీవి,ఇస్లా ఎలిఫెంటాదీవి,రాన్‌దీవి,పులెట్‌దీవి. అంటార్టికా అతిశీతలమైన దీవి. సప్తసముద్రాల దీవులలో మా ప్రయాణం అంటూ డా.నర్మదారెడ్డి దంపతుల ట్రావెలాగ్ తెలుగులో పుస్తకంగా తీసుకువచ్చారు.ఈ సందర్భంగా నర్మదారెడ్డి మాట్లాడుతూ ప్రపంచాన్ని నర్మదారెడ్డి దంపతులు చుట్టివచ్చామని తెలిపారు. సంవత్సరానికి రెండుస్లార్లు ఇలా ప్రపంచ పర్యటన చేస్తామన్నారు. 30యేళ్లుగా ఈ ప్రయాణం సాగుతుందని తెలిపారు. ఇంకా 15దేశాలు మిగిలి ఉండవచ్చు. మొత్తం ప్రపంచం అంతా చూసామన్నారు.నర్మదారెడ్డి మాట ల్లోనే... "ఈ భూప్రపంచం ఎంత గొప్పది! ఆహ్లాదపరిచేఅందాలదీవులు.సప్తసముద్రాలు.ధృవప్రాంతాలు.ఇసుకవేస్తే రాలని జనసమూహాలు. వింతలూ విశేషాలు.భయంకర యుద్ధక్షేత్రాలు.ఒకటా రెండా వళ్ళంతా కళ్ళున్న ఇంద్రుడయినా ఈ అందాలన్నీ చూడటం అసాధ్యమేమో. ప్రయాణం అనేది పెట్టుకోకపోతే మనిషి ఎక్కడివాడు అక్కడే ఉండేవాడు. చరిత్ర ఒక్క అడుగు కూడా వేసేదే కాదు.అందుకే రాహుల్ జీ చెప్పినట్లు మనం ప్రయాణించాలి.నిరంతరం పయనించాలి.చిన్నపాటి రెండే రెండు రెక్కలతో ప్రపంచాన్ని చుట్టి వస్తున్న పక్షులను చూసయినా మనిషి నేర్చుకోవాలి. ప్రయాణంలోనే జీవితం ఉంది.ప్రయాణంలోనే ఆనందం ఉంది. ప్రయాణంలోనే నాగరికత ఉంది. ప్రయాణంలోనే సమస్తం దాగి ఉంది.ఆగదు మా ప్రయాణం.చెబుతాను,చెబుతూనే ఉంటాను..ఈ అనంతం హద్దులు చూసేవరకు ఆగదు మా ప్రయాణం"ఈ పుస్తకావిష్కరణ ఖతార్ దేశంలో జరగడం పట్ల డా.నోముల నర్మదారెడ్డి ఓ పత్రికాప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.

# అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి- ఎల్టీఐ మైండ్‌ట్రీ అధ్యక్షులు సుధీర్ చతుర్వేది

- ఉత్సుకత, ధైర్యం, ఏకాగ్రత వీడకూడదు
- ఘనంగా విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ 30వ స్నాతకోత్సవం




హైదరాబాద్, నవంబర్ 23, 2024: ప్రపంచంలో ఉన్న అవకాశాలన్ సద్వినియోగం చేసుకోవాలని ముఖ్య అతిథి ఎల్టీఐ మైండ్‌ట్రీ అధ్యక్షులుసుధీర్ చతుర్వేది తెలిపారు.'విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (వీజేఐఎం) 30వ స్నాతకోత్సవాన్ని బాచుపల్లి క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు సర్వం అందుబాటులో ఉన్నట్లు చెప్పాలని ఉందన్నారు. కానీ, నిజాయితీగా చెప్పాలంటే అత్యంత అనిశ్చిత కాలంలో ఉన్నామన్నారు. భౌగోళిక, వాతావరణ, జనాభా, శక్తి సంక్షోభంలో ఉన్నామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మార్పులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. అయితే, ప్రతి సంక్షోభం ఒక ప్రమాదాన్ని, ఒక అవకాశాన్ని అందిస్తుందని చెప్పారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడం అంత సులభం కాదన్నారు. దీని కోసం పోరాడాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాలను చేజిక్కించుకోవడానికి కొన్ని విషయాలలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉత్సుకతతో ఉండాలని తెలిపారు. మనలో ఉన్న ప్రత్యేకతను తెలుసుకోవాలన్నారు. దానిని సమర్థవంతంగా ఉపయోగించాలని చెప్పారు. ధైర్యంగా ఉండాలన్నారు. శక్తివంతంగా ఉండాలని తెలిపారు. పాజిటివ్ దృాఎక్పథం అలవర్చుకోవాలన్నారు. మంచి వ్యక్తిగా ఉండాలని పేర్కొన్నారు. శాంతి దూతగా పేరు తెచ్చుకోవాలన్నారు. పని పూర్తి చేసే వ్యక్తిగా గుర్తింపు పొందాలన్నారు. మార్పు తీసుకురావడానికి ప్రయత్నించాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలన్నారు. వ్యక్తిగత విషయాలు కొన్ని పంచుకోవాలని ఉందన్నారు. ఆయన మాటల్లో.. 'నేను రెండు ఎంబీఏలు చేశాను. అందులో మొదటి ఎంబీఏలో ప్రేమలో పడిపోయాను. అయితే, నోట్స్ చదవడం ద్వారా నేను డిస్టింక్షన్ సాధించాను. నేను ట్రేడర్ కావడానికి లీడ్స్ యూనివర్శిటీలో ఫైనాన్స్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్‌లో ఎంబీఏ చేశాను. నేను నేర్చుకున్న ఏకైక విషయం ఏమిటంటే.. మార్కెటింగ్‌కు కట్టుబడి ఉండాలని అనుకున్నాను. అందులో ఒక పాఠం ఉంది. దేవుడు మీకు కొన్ని సూపర్ పవర్స్ ఇస్తాడు, వాటిని ఉపయోగించుకోవాలి. నేను డ్యూక్, హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, వార్టన్‌లలో చదువుకున్నాను. నేను జీవితకాల అభ్యాసాన్ని నమ్ముతాను' అని తెలిపారు. ఈ సందర్భంగా విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ భరత్ భూషణ్ సింగ్ మాట్లాడుతూ నాణ్యత, నిజాయితీ విజ్ఞాన ఇనిస్టిట్యూట్ ప్రధాన విలువలు అన్నారు. ఈ విలువలను కొనసాగించడానికి నిబద్ధతతో ఉన్నామని చెప్పారు. ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, థాయ్‌లాండ్, హార్వర్డ్ బిజినెస్ పబ్లికేషన్‌తో విద్యాపరమైన సహకారాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా విజ్ఞాన జ్యోతి వైస్ ప్రెసిడెంట్ వీ రాజశేఖర్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోని అగ్రశ్రేణి ప్రైవేట్ బిజినెస్ స్కూల్‌లలో వీజేఐఎం ఒకటిగా ఉందన్నారు.

## సమాజసేవకుడు 'ఇందారపు' సంస్మరణ నేడు




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సమాజసేవకుడు ఇందారపు కిషన్‌రావు సంస్మరణ ఆదివారం మధ్యాహ్నం 1గం.కు దమ్మాయిగూడలో సంస్మసరణసభ నిర్వహిస్తున్నట్లు ఇందారపు తనయుడు గాయకుడు సంజయ్ భరద్వాజ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజేష్ , గౌతమ్, కౌశిక్ పాల్గొంటారని సంజయ్ ఓ ప్రకటనలో తెలిపారు.

## సీతాఫల్‌మండి చౌరస్తాలో బీజేపీ నాయకుల సంబరాలు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: మహారాష్ట్రలో బీజేపీ విజయ కేతనం ఎగురవేసిన సందర్భంగా సీతాఫలమండి చౌరస్తాలో స్థానిక బీజేపీ నాయకులు మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సారంగపాని, కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, సీతాఫలమండి బీజేపీ డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవి ప్రసాద్ గౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అధికారులతో కలిసి కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని విష్ణుపురి కాలనీ లో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం శనివారం కార్పొరేటర్ శ్రవణ్, జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వాటర్ ప్రెషర్ సమస్యను పరిష్కరించాలని, మోరి సిల్ట్ ను రోడ్ల పై వేయకుండా ఎప్పటి కప్పుడు వెంటనే తొలిగించాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు.



శ్రీ ధర్మశాస్త్ర సేవా సమితి బంజారా హిల్స్ ఆధ్వర్యంలో 11వ సంవత్సరం నిత్య అన్నదాన ప్రసాదం ఐదవ రోజు కార్యక్రమము భాగంగా శ్రీధర్మశాస్త్ర సేవా సమితి వ్యవస్థాపకులు అధ్యక్షులు అప్పారావు గురుస్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ అన్న ప్రసాదం కార్యక్రమానికి సేవా సమితి ఆహ్వానం మేరకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం లాబ్‌అనిల్ గురు స్వామి, ప్రధాన కార్యదర్శి రవి కుమార్ (బాబు) గురు స్వామి, రాము గురు స్వామి, వెంకట్ , శ్రీకాంత్, శివ, శ్యామ్ శేఖర్ , మహేష్ గురు స్వామి గౌతమ్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

మేజర్ న్యూస్/జుబ్లీహిల్స్

# పేదల ఆత్మ గౌరవం అంబేద్కర్ యూనివర్సిటీ : జేఏసీ

## 65వ రోజుకు చేరిన అంబేద్కర్ వర్సిటీ ఉద్యోగుల నిరసనలు



హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ పది ఎకరాల స్థలం జవహర్ లాల్ నెహ్రూ అర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జె.ఎన్.ఏ.ఎఫ్.ఏ.యూ) కేటాయించాలనే ప్రభుత్వ లేఖ ను ఉపసంహరించుకోవాలని ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు ఆందోళనకు దిగారు. గత 65 రోజులుగా జరుగుతన్న ఈ నిరసన పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరం అన్నారు. పేదల ఆత్మ గౌరవం అంబేద్కర్ యూనివర్సిటీ, మా ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయొద్దని హెచ్చరించారు. ఇతరులకు అంబేద్కర్ యూనివర్సిటీ భూ కేటాయింపుపై ప్రభుత్వం తన ఆలోచనను వెంటనే వెనక్కి తీసుకోవాలని జేఏసి నేతలు డిమాండ్ చేశారు. ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు, ఉద్యోగులు శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో పరిపాలన భవనం ముందు అంబేద్కర్ విగ్రహం దగ్గర బైఠాయించి, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనకు దిగారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఛైర్పర్సన్ ప్రొ. పల్లవీ కాబడే; కన్వీనర్ ప్రొ. వడ్డాణం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 27న జరుగుతున్న వంటా వార్పు కార్యక్రమానికి అందరూ సహకరించి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తమ సంఘీ భావం తెలపాలని కోరారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ మాజీ ఉద్యోగి శంకరాచార్య; డా. యకేశ్ దైద, డా. ఉదయిని, కాంతం ప్రేమ్ కుమార్, డా. రాఘవేంద్ర పాండు, షబ్బీర్; రాములు, అధ్యాపక, అధ్యాపకేతర ఉద్యోగులు, అడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్ అసోసియేషన్, టైం స్కేల్, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# విలేకరి 'జాన్' కు కార్పొరేటర్ దంపతుల పరామర్శ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇటీవల పక్షవాతానికి గురై నిమ్స్ ఆస్పత్రిలో వైద్య చికిత్స పొంది, ఇంటికి చేరుకున్న విలేకరి 'జాన్' ను శనివారం కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ దంపతులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు బాధితుడిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం వారు బాధితుడికి 15,000 రూపాయలను ఆర్థిక సహాయం అందచేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత రాముయాదవ్ మాట్లాడుతూ... జాన్ కు ఇలా జరగడం బాధాకరమన్నారు. ఆయన మెరుగైన వైద్య చికిత్స పొంది, త్వరగా కోలుకుని క్షేమంగా ఇంటికి చేరడం సంతోషంగా ఉందన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి జర్నలిస్ట్ కు తాము అండగా ఉంటామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సింగరావు, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వాయనాడ్‌లో ప్రియాంక గాంధీ విజయం ప్రజల విశ్వాసం విజయం

## కూకట్‌పల్లి ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం. యుగంధర్ రెడ్డి



బాలానగర్ మేజర్ న్యూస్, కేరళ రాష్ట్రంలోని వాయనాడ్ పార్లమెంట్ నియోజకవర్గంలో చారిత్రాత్మక ఎన్నికల విజయంలో ప్రియాంక గాంధీ వాద్రా పార్లమెంటు సభ్యురాలుగా ఎన్నికయ్యారని, ఇది ఆమె రాజకీయ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తన ప్రకటనలో తెలిపారు. ప్రియాంక గాంధీ విజయం, సాంస్కృతిక వారసత్వమని, విభిన్న సమాజానికి ప్రసిద్ధి చెందిన వాయనాడ్ ప్రజలు ఆమెపై ఉంచిన విశ్వాసాన్ని సూచిస్తుందని గుర్తు చేశారు. భారీ మెజారిటీతో ఈ కీలకమైన ఎన్నికల పోటీలో ప్రియాంక గాంధీ సాధించిన విజయంతో ఆమె పార్లమెంటులో ప్రతిధ్వనిని, కేరళ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ఆమె నిబద్ధతను హైలైట్ చేస్తుందని తెలిపారు. ఆమె విజయం ప్రతి పౌరుడి సంక్షేమంపై దృష్టి సారించే ప్రగతిశీల, సమ్మిళిత రాజకీయాలకు పెద్ద మద్దతును ప్రతిబింబిస్తుందని అన్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్య సంరక్షణ, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ స్థిరత్వం వంటి రంగాలలో తన ప్రచారంలో ప్రియాంక గాంధీ యువత సాధికారత, ఉద్యోగ కల్పన సామాజిక న్యాయ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారని గుర్తు చేశారు. వయనాడ్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడానికి, జాతీయ పురోగతి నుండి స్థానిక ప్రయోజనం పొందేలా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ఆమె వాదించాలని తెలిపారు. మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని, పార్లమెంటులో వారి వాణిని వినిపించేలా చూస్తానని ఆమె ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. తన విజయం తర్వాత ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, వయనాడ్ ప్రజలు తమకు అఖండమైన మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అంకితభావం, పారదర్శకత అభిరుచితో వారికి సేవ చేయాలనే తన నిబద్ధతను ఆమె పునరుద్ఘాటించారని తెలిపారు. విజయం తనది మాత్రమే కాదని, మార్పు, పురోగతి, సమానత్వంపై నమ్మకం ఉన్న ప్రతి వ్యక్తికి ఇది విజయం, వాయనాడ్ ప్రజల అభివృద్ధి, సాధికారత కోసం ఆమె పోరాడుతూనే ఉంటదని ఆమె అన్నట్లు తెలిపారు. వయనాడ్లో ప్రియాంక గాంధీ విజయం కేరళలో కాంగ్రెస్ పార్టీ యొక్క బలమైన ఉనికిని బలోపేతం చేయడం, భారతదేశంలోని దక్షిణ ప్రాంతంలో పార్టీకి పెరుగుతున్న ప్రాబల్యానికి సంకేతమని తెలిపారు. ఇది రాష్ట్ర రాజకీయ దృశ్యంలో ఒక ముఖ్యమైన అధ్యాయాన్ని కూడా సూచిస్తుందని, భారత రాజకీయాల భవిష్యత్తును రూపొందిం చడంలో ప్రియాంక గాంధీ కీలక పాత్ర పోషిస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. వాయనాడ్ ప్రజలు ఈ విజయాన్ని జరుపుకుంటున్న సమయంలో ప్రియాంక గాంధీ ఇప్పుడు పార్లమెంటులో తన కొత్త పాత్రను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారని, ఇక్కడ ఆమె తన నియోజకవర్గాల ఆందోళనలను సమర్థవంతంగా పరిష్కరించేలా చూసుకుంటూనే దేశాభివృద్ధికి అర్థవంతంగా దోహదపడాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

# బీజేపీ వైపే ప్రజలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మహారాష్ట్ర ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచిన బీజేపి ప్రజల మద్దతు ఇంకా బల పడిందని బీజేపి మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు, పార్టీ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి గీతా మూర్తి అభిప్రాయ పడ్డారు. బీజేపీ సొంతంగానే అధిక స్థానాలు గెలిచిందని, ఎన్డీఏ కూటమి బలం తో శాసన సభ లో అధిక స్థానాలు గెలిచిందని ఆమె అన్నారు. అలాగే ఉత్తర ప్రదేశ్ ఉప ఎన్నికలలో, ఉత్తరా ఖండ్ లో కూడా బీజేపి జయ కేతనం ఎగర వేసిందని ఇందుకు ఆ యా రాష్ట్ర ప్రజలకు ధన్య వాదాలు తెలుపుతున్నానని గీతా మూర్తి చెప్పారు. ఝార్ఖండ్ లో కూడా అతి పెద్ద ప్రతి పక్ష పార్టీ గా ఏర్పడిందని ఆమె అన్నారు. తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మహా రాష్ట్ర లో కాంగ్రెస్ తరఫున ఎన్నికల ప్రచారం చేశారని, అన్ని చోట్లా కాంగ్రెస్ ఓడి పోయిందని ఆమె గుర్తు చేశారు. దీంతో ప్రజలు గ్యారంటీలు అనే కాంగ్రెస్ మాట కు తూట్లు పొడిచారని, ఆ గ్యారంటీలను నమ్మడం లేదని ఆమె వివరణ ఇచ్చారు. ఇక రానున్న తెలంగాణ లో కూడా బీజేపి కే విజయావకాశాలు ఉన్నాయని ఆమె ఆశా భావం వ్యక్తం చేశారు

# డివిజన్‌లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు

- నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు పూర్తి చేయాలి
- చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధి బైరామల్ గూడ ఓల్డ్ విలేజ్ లో 32 లక్షల 85 వేల రూపాయల వ్యయంతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను శనివారం కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంపాపేట్ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ఒక ప్రణాళిక ప్రకారం దశలవారీగా వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. బైరామల్ గుడా ఓల్డ్ విలేజ్ లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తున్నాం, వర్షాలు కురిసినా నీరు నిలువకుండా,కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు జరుగు తున్నాయని అన్నారు. అలాగే నాణ్యతా పరిమానాలతో పనులను పూర్తి చేయాలని సంబంధిత కంట్రాక్టర్ ను ఆదేశించారు. అలాగే డ్రైనేజీ పైప్ లైన్ వేసిన వెంటనే రోడ్డు నిర్మాణం కూడా చేపట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జలమండలి డీజీఎం సన్యాసిరావు, మేనేజర్ రమ్య భారతి, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేందర్ కుమార్, షబ్బీర్, బిజెపి సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, శ్రవణ్ కుమార్, సిద్ధల వెంకటేష్, విజయ్ గౌడ్, రాము, అంజి, మరియు బస్తీ వాసులో తదితరులు పాల్గున్నారు.

# కాలనీ ఎంట్రెన్స్‌లో వైన్స్‌లు, బార్ల వల్ల దుర్గంధం

**– జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి**





హయత్ నగర్, మేజర్ న్యూస్ః వీరభద్ర నగర్ కాలనీ ఎంట్రెన్స్ లో ఏర్పాటు చేసిన వైన్స్ లు, బార్ల నిర్వాహకుల నిర్లక్ష్యంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని, చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు శనివారం ఆయన జీహెచ్ఎంసీ శానిటేషన్ డిపార్ట్మెంట్ డీఈ నీలిమతో కలిసి వైన్స్ లోకి వెళ్లి పరిశీలించగా పూర్తిగా దుర్గంధ భరితమైన వాతావరణం కనిపించింది. టాయిలెట్స్ లేక వైన్స్ బయట కాలనీ వీధుల్లో టాయిలెట్స్ చేస్తున్నారని కాలనీ రోడ్ల పైన మందు తాగుతుండడంతో వచ్చిపోయే మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారని, ఇలాంటి వైన్స్ లపై జీహెచ్ఎంసీ శానిటేషన్ డిపార్ట్మెంట్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, జీహెచ్ఎంసీ ఫుడ్ డిపార్ట్మెంట్ వారు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర నగర్ కాలనీ అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బండారి భాస్కర్, భరత్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, జీహెచ్ఎంసీ జవాన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయకుండా మోదీ ప్రభుత్వం కుట్ర

## ఎన్ఎఫ్ఐడబ్ల్యూ సదస్సులో వక్తల ఆగ్రహం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అనేక కుంటిసాకులతో మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయకుండా ప్రధాని మోదీ ప్రభుత్వం కుట్రకు పాల్పడుతోందని పలువురు వక్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలు కోసం ఇంకేంత కాలం వేచిచూడాలని కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని వారు నిలదీశారు. దేశవ్యాప్త జనగణన నియోజకవర్గాల పునర్ విభజనతో ముడిపెట్టకుండా మహిళా రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) 22వ నిర్మాణ జాతీయ మహాసభల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా రిజర్వేషన్ చట్టం –2023ను జనాభా లెక్కలు, నియోజకవర్గ పునర్విభజనకు సంబంధం లేకుండా వెంటనే అమలు చేయాలి అనే అంశంపై రాష్ట్ర సదస్సు శనివారం హైదరాబాద్ బషీర్ బాగ్ దేశోద్ధారకభవన్ జరిగింది. తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన అధ్యక్షతన జరిగిన సదస్సును భారత జాతీయ మహిళా సమాఖ్య జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.రజని ప్రారంభించగా, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ సీనియర్ నాయకులు పశ్యపద్మ, శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ ప్రేమ్ పావని, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద సదాలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఎస్.ఛాయాదేవి తదితరులు ప్రసంగించారు. ఎటువంటి షరతులు లేకుండా 2029 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ అమలయ్యే విధంగా పోరాటాన్ని మరింత ఉధృఎతం చేయాలని, ఆ దిశగా క్షేత్రస్థాయి నుంచి మహిళలలో చైతన్యం తీసుకురావాలని వక్తలు పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ జాయింట్ సెలెక్ట్ కమిటీ చైర్ గా వ్యవహరించిన మహిళా సమాఖ్య నాయకురాలు గీత ముఖర్జీ రిజర్వేషన్ అమలు కోసం పార్లమెంట్ అన్ని రాజకీయ పార్టీలకు చెందిన మహిళా ఎంపిలను ఒక తాటిపైకి తీసుకొచ్చారని కొనియాడారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పోరాటాల ఫలితంగానే మహిళలకు అనేక హక్కులు, చట్టాలు వచ్చాయని వారు గుర్తు చేశారు. డాక్టర్ కె.రజని ప్రారంభోపన్యాసం చేస్తూ మహిళలు అనేక రంగాలలో రాణించినప్పటికీ, ప్రభుత్వ నిర్ణయాల్లో భాగస్వామ్యమైనప్పుడే పరిపూర్ణత లభిస్తుందన్నారు. పార్లమెంట్ మహిళా సభ్యుల సంఖ్య 13.6 శాతానికి పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య పట్ల వివక్ష జరుగుతోందని, పాఠశాల నుంచి విశ్వవిద్యాలయ విద్యకు వచ్చేసరికే మహిళల సంఖ్య తగ్గుతోందని ఆమె ఆందోళన వ్యక్తం చేసింది. పశ్యపద్మ మాట్లాడుతూ..మహిళా రిజర్వేషన్ల బిల్లు రానున్న 2029 ఎన్నికల్లో అమలయ్యే విధంగా మహిళలంతా దృఎష్టి కేంద్రీకరించాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ సీనియర్ నాయకులు పశ్యపద్మ అన్నారు. దేశంలో జనగణన ఎప్పుడు జరగాలి, ఆ ప్రక్రియ ఎప్పుడు పూర్తవ్వాలి?, ఆ తర్వాత ఇంకేప్పుడు మహిళా రిజర్వేషన్లను అమలు చేస్తారు ? అని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. కులగణన జరిగే వరకు రిజర్వేషన్లను అమలు చేయకుండా బిజెపి కుట్ర చేస్తోందని విమర్శించారు. బంగ్లాదేశ్ 20 శాతం, పాకిస్తాన్ 21 శాతం, క్యూబాలో 53 శాతం మంది మహిళలు పార్లమెంట్ ఉన్నారని, కానీ భారతదేశంలో మాత్రం ప్రస్తుతం కేవలం 13.63 శాతం మాత్రమే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేమ్ పావని మాట్లాడుతూ .. ప్రజా, మహిళా పోరాటాలతోనే కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచడం ద్వారా మహిళా రిజర్వేషన్ల అమలు సాధ్యమౌతుందన్నారు. నేదునూరి జ్యోతి మాట్లాడుతూ .. ఎన్నికల్లో ఓట్లు పొందేందుకే మహిళా రిజర్వేషన్ అమలుపై కేంద్రంలోని బిజెపి కుంటి సాకులు చెప్పిందని విమర్శించారు. మంద సదాలక్ష్మిమాట్లాడుతూ. మహిళా రిజర్వేషన్లలో ఎస్సి, ఎస్టీ , బిసి, మైనార్టీ రిజర్వేషన్లను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉస్తేల సృఎజన, మాట్లాడుతూ ఎటువంటి షరతులు విధించకుండా మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్.ఛాయాదేవి మహిళా రిజర్వేషన్ ల బిల్లు ను చట్టం చేసి వెంటనే అమలు చేయకుంటే దేశ జనాభాలో సగభాగమైన మహిళలు పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సదస్సులో మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం.నళినిరెడ్డి, బండి జంగమ్మ, సహాయ కార్యదర్శులు ఫైమీద, లతాదేవి, కోశాధికారి జయలక్ష్మి, ఎన్ఎఫ్ఐడబ్లు సీనియర్ నాయకురాలు జ్యోష్యబట్ల కల్పన, పోటు కళావతి తదితరులు ప్రసంగించారు.

# వనస్థలిలో వస్త్ర ప్రియులను ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ మేళా

- వసాత్రభిమానులకు నాణ్యతతో కూడిన చేనేత వసాత్రలు
- హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు
- నాణ్యత, నమ్మకం మా ప్రత్యేకత
- ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం గణేష్ టెంపుల్ – రైతుబజార్ రోడ్డులోని వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా కమ్ ఇగ్జిబిషన్ వస్త్ర ప్రియులను ఆకట్టుకుంటుంది. ప్రదర్శనలో పేరు గాంచిన ప్రత్యేకమైన నాణ్యమైన చేనేత వస్త్రాలు, హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు అందుబాటులో ఉన్నాయి. ఈ అద్వితీయమైన ప్రదర్శనలో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నోచికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు ఉత్పత్తి ధరలకే వినియోగదారులకు అందబాటు ధరల్లో అందుబాటులో ఉన్నాయని ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాదర్‌లు తెలిపారు. అందమైన గాజుల నుండి సున్నితమైన ఉంగరాల వరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆధునిక సమకాలీన పరిస్థితుల సారాంశాన్ని సంగ్రహించి అత్యుత్తమ నాణ్యతతో రూపొందించబడిన సున్నితమైన, క్లిష్టమైన డిజైన్లతో



తయారు చేసిన ఆభరణాలు ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయని, వస్త్రాభిమానులు, వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. చేనేత వస్త్రాలను ఆదరించడం ద్వారా కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# ఆర్ఎస్ఎస్ గ్రౌండ్‌లో సత్యసాయి బాబా జయంతి వేడుక

## హాజరైన బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃసత్యసాయి బాబా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీ ఆర్ఎస్ఎస్ గ్రౌండ్‌లో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం వారి ఆధ్వర్యంలో బాబా 99వ జయంతి వేడుకలు జరిగాయి. ఈకార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చెరుకూరి గ్రూప్ చైర్మన్ చెరుకూరి రామారావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ సత్యసాయి బాబా అత్యంత గౌరవనీయమైన భారతీయ గురువు, పరోపకారి అని, కేవలం 14 ఏళ్ల వయస్సులో షిర్డీ సాయిబాబా య్కొ పునర్జన్మ ప్రకటించారని తెలిపారు. తన ఆధ్యాత్మిక లక్ష్యాన్ని నెరవేర్చుడానికి ఇంటినుండి బయలు దేరాను, జబ్బు పడిన వారిని నయం చేయడం, గాలి నుండి వస్తువులు కనిపించేఆలా చేయడం వంటి అద్భుతమైన సామర్థ్యాలు ఆయనకు ఉన్నాయని అతని భక్తులు విశ్వసించారని గుర్తు చేశారు. ప్రేమ, దయ, ఆధ్యాత్మిక వృద్ధి సందేశం ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రేరేపించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పంపన వెంకటేశ్వర్‌రావు, సోమయాజులు, బాబూరావు, చంద్రయ్య, జైపాల్‌రెడ్డి, శరత్‌కుమార్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# 28న 'బహుళ' తృతీయ వార్షికోత్సవం..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ఈనెల 28 మధ్యాహ్నం 2గంటలకు రవీంద్ర భారతిలో'బహుళ' తృతీయ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు సంపాదకురాలు జ్వలిత తెలిపారు. ప్రజాగాయని విమలక్క తెలంగాణ బీసీ కమిషన్ మాజీ ఛైర్మెన్ బీఎస్‌రాములు, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి ముఖ్యఅతిథులుగా హాజరవుతారని జ్వలిత ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. 'బహుళ' త్రైమాసిక అంతర్జాతీయ అంతర్జాల మహిళాపత్రిక తృతీయ వార్షికోత్సవం రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు సంపాదకురాలు జ్వలిత తెలిపారు. 2021నవంబర్‌లో ఈ పత్రిక ప్రారంభమైందని జ్వలిత తెలిపారు. ప్రారంభసంచికతో పాటు మహిళాదినోత్సవం సంచికలను అచ్చులో వేసామన్నారు. 2022సంవత్సరం,,2023సంవత్సరపు వార్షిక సంచికలను అచ్చులో తెచ్చామన్నారు. ఇప్పటివరకు 12 సంచికలు అచ్చులో రాగా, తృతీయ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక 13 అవుతందని జ్వలిత తెలిపారు.

## సకాలంలో రక్తదానం చేసిన బిజెపి దళిత నాయకుడు రాఘవేంద్ర



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జుబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్ లో బైపాస్ సర్జరీ చేయించుకుంటున్న రాములాల్ దేవగన్ కి అత్యవసరంగా రక్తం అవసరం కాగా కుటుంబసభ్యులు, స్నేహితులు ప్రముఖ సామాజిక కార్యకర్త పుట్టా రామకృఎష్ణ ని సంప్రదించగా రామకృఎష్ణ సూచన మేరకు భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, డివిజన్ దళిత మోర్చా ప్రెసిడెంట్ బోరబండ కి చెందిన పి.రాఘవేంద్ర హాస్పిటల్ కి నేరుగా వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పుట్టా రామకృఎష్ణ తో పాటు పలువురు రాఘవేంద్రని అభినందించారు.

# సమగ్రాభివృద్ధికి కృషి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గం సమగ్రాభివృఎద్ధికి ఎల్లవేళలా తన వంతు సహకారం అందచేస్తానని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం మౌలాలి డివిజన్ పరిధిలోని సాయినాథా పురం సమీపంలోని ఆఫీసర్స్ కాలనీలో కాలనీవాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ... మా కాలనీలోని పార్క్ స్థలంలో షెడ్డు వేయడానికి సహకరించి, పార్కు అభివృఎద్ధికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ.. మౌలాలి డివిజన్ అభివృఎద్ధికి ఎల్లప్పుడూ తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందచేస్తానని తెలిపారు. అభివృఎద్ధి పనులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, మాజీ కౌన్సిలర్, సీనియర్ నేత పూలపల్లి రాము యాదవ్, కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, సంయుక్త కాలనీల ఫెడరేషన్ అధ్యక్షుడు చుంకు శ్రీనివాస్, లోహిత్ రెడ్డి,సంపత్ గౌడ్, వెంకటేష్, వంశీ మోహన్, శ్రీనివాస్, సలీం, ఫారుక్, లోకనాథం, చంద్రశేఖర్,మిర్యాల రామచందర్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు



# పేద ప్రజలకు మేలు చేసేలా కాంగ్రెస్ సంక్షేమ పథకాలు



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని, పేద ప్రజలకు మేలు చేసేలా కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, అనతికాలంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విప్లవాత్మక పథకాల అమలు, కార్యక్రమాలను రాష్ట్రంలోని ప్రతి గడప గడపకు చేరవేసేలా విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టాలని ఆయన సూచించారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని హెచ్ఎఎల్ కాలనీలోని సిటీ ప్యాలెస్ లో ప్రజపాలన విజయోత్సవ సమావేశంలో కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించాలని ఆయన పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్ హనుమంత రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, కంటెస్టడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిఆర్ లక్ష్మి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరు ప్రభాకర్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రావణ్ కుమార్, జి ఐలయ్య గౌడ్, సిహెచ్ బుచ్చిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, మాజి కార్పొరేటర్ పాలకృష్ణ, ఎక్స్ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, మోతె శ్రీనివాస్ యాదవ్, జయరాం, ఓరుగంటి కృష్ణ గౌడ్, రషీద్ భాయ్, జేమ్స్ సతీష్, మధు, విజయ గుప్తా, తోఫిక్, జహంగీర్, డాన్ శీను, గంగారం, కె శంకర్, బలరాం, గుబ్బల రమణ, శ్రీనివాస్, రంగనాథ్, డివిజన్ అధ్యక్షులు నాయక్, పండరి శ్రీధర్ రెడ్డి, రాధాకృష్ణ, శివకుమార్, గణేష్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకలు

### శివం అంటే శుభం




నల్లకుంట, మేజర్ న్యూస్ : సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకలు శనివారం విద్యానగర్ లోని శివం ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఉదయం నగర సంకీర్తిన,శోభా యాత్ర కార్యక్రమాలు శోభాయమానంగా నిర్వహించారు మధ్యాహ్నం నారాయణ సేవ అన్నదాన కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్లేశర రావు మాట్లాడుతూ సత్య సాయిబాబా మార్గం అనుసరణీయం, శివం అంటే శుభం అని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమం లో పలువురు భక్తులు భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం కెక్ కటింగ్ జూల ఉత్సవం,బాణ సంచా సంబర కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సత్యసాయి ట్రస్టు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కన్వీనర్ హెచ్ జె దోర, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ లోని పాపిరెడ్డి కాలనీ తదితర కాలనీల నుండి చందానగర్ వైపు వెళ్లే చందానగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నెలకొన్న సమస్యను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సంబంధిత అధికారులతో చర్చించి స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా వాహదారులకు ఉపయోగపడేలా అండర్ బ్రిడ్జిని అందుబాటులో ఉండే విధంగా తీసుకొచ్చారు. అందులో భాగంగా అండర్ బ్రిడ్జి వద్ద సీవరేజ్ వల్ల వచ్చిన నీటిని తొలగించిన పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ భాస్కర్ తో పాటు కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. సమస్య మరల తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షుడు దుర్గం వీరేశం గౌడ్, పాపి రెడ్డి కాలనీ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు, వార్డ్ మెంబర్ శ్రీకళ, కే.లింగా రెడ్డి, సందయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ బస్వరాజ్, రమేష్, ప్రభాకర్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, కుమారి, సుధారాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బైక్ దొంగల అరెస్ట్



హయత్ నగర్, మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న దొంగలను నాగుల్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పీఎస్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో పోలీసులు వివరాలు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా, నాగోల్ పోలీసులు సాయినగర్ లో ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకొని విచారించి, వారి నుండి 6 బైకులు స్వాధీనం చేసుకున్నారు. మైనర్లను ఇద్దరిని జువినల్ హోమ్ కు పంపించినట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో డిసిపి ఎల్.బి నగర్ సిహెచ్ .ప్రవీణ్ కుమార్, ఏసిపి ఎల్.బి నగర్ ఏ.కృష్ణయ్య, నాగోల్ పిఎస్ ఎస్హెచ్ఓ ఏ. సూర్యానాయక్, ఎస్ఐ వి.రమేశ్, సిబ్బంది ఉన్నారు.

# చర్లపల్లి జైలులో పట్నం నరేందర్ రెడ్డిని పరామర్శించిన కేటీఆర్




కాప్రా,మేజర్ న్యూస్..లగచర్ల లో కలెక్టర్ ఇతర అధికారుల దాడి కేసులో ప్రదాన నిందితుడిగా చర్లపల్లి జైలులో రిమాండ్ లో ఉన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని శనివారం మాజీ మంత్రి,ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించారు. అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ లగచర్లలో దళిత,గిరిజనల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పార్మాసిటి పేరుతో గుంజుకోవడం దారుణమన్నారు. ఇదేమిటి అని అడిగితే జైలులో పెట్టి కేసులు నమోదు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియంత పాలనకు నిదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభుపూర్ రాజు,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి,కార్పోరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్,పన్నాల దేవేందర్ రెడ్డి,నాయకులు సాయిజైన్ శేఖర్,బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



మియాపూర్,మేజర్ న్యూస్ : యాజమాన్యాల చదువుల ఒత్తిడి, మార్కుల టెన్షన్తో విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. విజయవాడకు చెందిన కౌశిక్ రాఘువ (17) మియాపూర్ లోని కల్వరి టెంపుల్ వద్ద ఉన్న ఓ జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి తన హాస్టల్ గదిలో ఫ్యాన్కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే విద్యార్థిని ఆత్మహత్య విషయాన్ని కాలేజీ యాజమాన్యం గోప్యంగా ఉంచింది. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు,బంధువులు శ్రీ చైతన్య కళాశాలకు చేరుకుని నిరసన తెలిపారు. విద్యార్థి మృతి పై విద్యార్థి తల్లి తండ్రులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. శ్రీ చైతన్య కళాశాలలో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని, మానసిక వేధింపుల వల్లే కౌశిక్ రాఘువ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వెంటనే కాలేజీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పేదల ఇండ్లకు నష్టం జరగకుండా బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పేదల ఇండ్లకు నష్టం జరగకుండా బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను చేపట్టేలా తగు చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భరోసా నిచ్చారు. స్థానికుల అభ్యర్ధన మేరకు శనివారం ఆయన వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని జె. కె కాలనీ, వడ్డెర బస్తీలో నూతనంగా చేపడుతున్న బాక్స్ డ్రైన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానికులు మాట్లాడుతూ..సరైన ప్రణాళిక లేకుండా అధికా రులు మ్యాపింగ్ చేశారని, దీనివల్ల పేదలు కట్టుకున్న 50 గజాల రేకుల ఇండ్లు కోల్పవడం జరుగుతుందని, బాక్స్ డ్రైన్ గురించి తవ్వకాలు మొదలుపెడితే పక్కనే ఉన్న ఇండ్లకు సంబంధించిన పునాధులు కూలిపోయే అవకాశం ఉందని ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ఇండ్లకు నష్టం జరగకుండా బాక్స్ డ్రైన్ నిర్మించాలని అన్నారు. నాలాలు ఆక్రమించుకొని బహుళ అంతస్తులు నిర్మించుకున్న వారిని ఉపేక్షించిన అధికారులు, మరి 50 గజాల స్థలంలో ఇండ్లు కట్టుకున్న పేద ప్రజలకు అన్యాయం చేయడం సమంజసం కాదన్నారు. ప్రజలకు నష్టం జరిగే ఏ ఒక్క పనిని తాను అంగీకరించబోనన్నారు. ప్రత్యామ్నాయ మార్గం ద్వారా బాక్స్ డ్రైన్ నిర్మించే విధంగా మ్యాపింగ్ చేయాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సత్యలక్ష్మి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి, గుత్తిచందు, శేఖర్ గౌడ్, పేపర్ సీను, సాయిగౌడ్, వడ్డెర రాజు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల సాంస్కృతిక మహోత్సవం

## – సాధన వార్షికోత్సవం – సాధన ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్



హైదరాబాద్, మేజర్ న్యూస్: విభిన్న సంస్కృతులు, వంటకాలు, మంత్రముగ్ధులను చేసే పండుగవేడుకలు , మన చిన్నారులు ప్రపంచాన్ని అందంగా, ఆహ్లాదంగా చూపించారు. శోభాయమానంగా అలంకరించబడిన వార్షికోత్సవ కార్యక్రమంలో సాధన ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ గౌరవ ఛైర్మన్ సునంద్ సూరపనేని, ఛైర్పర్సన్ పద్మప్రియ సూరపనేని, మేనేజింగ్ డైరెక్టర్ సాధన సూరపనేని, డైరెక్టర్ ఆపరేషన్స్ మురళీ మోహన్, ప్రిన్సిపాల్ శోభనా సిరోహి, ప్రిన్సిపాల్ (కేంబ్రిడ్జ్) సరిత కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి మాధవి లత, మరియు శిరీషా అకడమిక్ హెడ్ పాల్గొన్నారు.
సాధన ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ సాధించిన వివిధ విజయాలను వార్షిక నివేదికలో ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఇందులో ఈ సంవత్సరం అందుకున్న అవార్డులు- 2024 డైనమిక్ స్కూల్స్, యూనిక్ క్లాస్రూమ్ ఎంగేజ్మెంట్ ఇనిషియేటివ్స్, ఎడ్యుకేషన్ టుడే , ఎక్సలెన్స్ ఇన్ లెర్నింగ్ అసెస్మెంట్. ఎల్డ్రోక్ ఇండియా కె12 సమ్మిట్, విద్య, నైపుణ్యాభివృద్ధి, అకడమిక్స్, స్పోర్ట్స్ మరియు ఇతర రంగాలలో విజేతలైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సత్కరించింది.
భారతదేశంలోని సందడిగా ఉండే వీధుల నుండి బ్రెజిల్లోని ఉల్లాసమైన కార్నివాల్ల వరకు, మంత్రముగ్ధులను చేసే దక్షిణాఫ్రికా యొక్క లయల నుండి చైనా యొక్క ప్రశాంతమైన సంప్రదాయాల వరకు, ప్రపంచ సంప్రదాయాల కాలిడోస్కోప్ ద్వారా ప్రేక్షకులకు మార్గనిర్దేశం చేశారు. ఆకర్షణీయమైన ప్రదర్శనల ద్వారా, ప్రతి దేశం యొక్క మూలాలను ప్రదర్శించి భిన్నత్వంలో ఏకత్వం యొక్క విలువను బోధించారు. వారి నాటకీయ ప్రతిభ, హృదయాన్ని కదిలించే పాటలు మరియు ఆకర్షణీయమైన నృత్య కార్యక్రమాలతో వేదిక వులకరించింది. ప్రతి చర్య చిన్నారుల క్యూరియాసిటీ, సృజనాత్మకతకు, అపరిమితమైన ఉత్సాహానికి నిదర్శనం. ప్రపంచాన్ని ప్రతిబింబించే ప్రత్యేక అంశాలను ప్రదర్శించి ప్రేక్షకుల హృదయాలలో నిలిచిపోయారు.

# బిసి డిక్లరేషన్ను అమలు చేయాలి : బీజేపీ



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : ఎన్నికల ముందు ఇచ్చిన బిసి డిక్లరేషన్ ను అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు శనివారం మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్, సహచర బీజేపీ కార్పొరేటర్లుతో కలిసి బీసీ కమిషన్ అధ్యక్షుడు చక్రపాణికి మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి బీసీ కార్పొరేటర్లు ఆలే భాగ్య లక్ష్మి, సురేఖ ,రాకేష్ జైస్వాల్, రవిచారి, లాల్ సింగ్, రచన శ్రీ, దీపిక, సుప్రి తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటం నడుస్తున్నదని ప్రకటించిన ఎమ్మెల్సీ ఎమ్మెస్ ప్రభాకర్ రావు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలు, హక్కులు, ఆయన కల్పించిన రాజ్యాంగాన్ని రక్షించడం ప్రతి దళితుడి బాధ్యత అని గ్రేటర్ హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎమ్మెస్ ప్రభాకర్ రావు పేర్కొన్నారు. శనివారం చింతలబస్తీలో జరిగిన వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దళితుల మధ్య చిచ్చు పెట్టి వర్గీకరణ ద్వారా అన్యాయం జరిగిందని, దీనిని తిప్పికొట్టేలా ప్రతి అంబేద్కర్ వాది పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.
**వర్గీకరణపై అసంతృప్తి....**మాల మాదిగల మధ్య వైషమ్యాలు కల్పించి, మాదిగలకు రావలసిన వాటిని మాలలు లాగేశారనే దుష్ప్రచారం ద్వారా మాదిగల మనోభావాలను దెబ్బతీయడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఐదు మంది ధర్మాసనం వర్గీకరణ చెల్లదని తీర్పు ఇచ్చినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ప్రలోభాల ద్వారా ఏడు మంది ధర్మాసనంలో వర్గీకరణను సమర్థించే తీర్పు పొందడం అన్యాయమని విమర్శించారు.
రాజ్యాంగ రక్షణ కోసం మాలల పోరాటం...
రాజ్యాంగాన్ని కాపాడుకోవడం, రిజర్వేషన్లను ఆస్తిలా పంచుకోవడం కుదరదని, వర్గీకరణను అడ్డుకోవడం మాలల కర్తవ్యమని, ప్రభాకర్ రావు స్పష్టం చేశారు. డిసెంబర్ 1న జింఖానా గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జన బహిరంగ సభ విజయవంతం చేయడానికి చర్యలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.



**పోస్టర్ ఆవిష్కరణ....** ఈ కార్యక్రమంలో మాలల సింహగర్జన పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ రాజు వస్తాదు, సిహెచ్ యాదగిరి, శంకర్, మామిడి నర్సింగ్ రావు, కే. భగవాన్ దాస్, సత్యనారాయణ, దాసరి విశ్వనాథం, మనోహర్ బాబు, తదితరులు హాజరయ్యారు.
**వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో పోరాటం...** ఈ పోరాటానికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తమ భుజాల మీద వేసుకొని ముందుండడం ప్రశంసనీయమని అన్నారు. మాలలు లేరు అనే అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టి మాలల సత్తా నిరూపించడానికి సింహగర్జనకు విశేష స్పందన ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు.

# డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలన



హయత్ నగర్, మేజర్ న్యూస్ః మార్నింగ్ వాక్లో భాగంగా శనివారం ఉదయం హయత్ నగర్ డివిజన్లోని మైత్రి విహార్ కాలనీలో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్రెడ్డి జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కాలనీ అధ్యక్షుడు వెంకట రామ్ రెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ మూర్తి, జలమండలి మేనేజర్ రాజు, సూపర్వైజర్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ చాలాన్లు చెల్లించాలి

| | | | |
|---|---|---|---|
| AP28DR4958 | AP15AY8920 | AP29BR0257 | TS07HX5882 |
| AP30E9800 | MD621BD17D16459 | AP29TA9342 | TS08GY8207 |
| TS09FZ2542 | AP36F0835 | TS11EA4626 | TS07EC8912 |
| AP29AQ4415 | AP28AE7012 | AP11AC0739 | AP09BH9147 |
| AP11AB7274 | AP28BW6273 | AP12F7835 | MH12EW7913 |
| AP11H9574 | TS05EG7415 | AP29BT6163 | AP37F8752 |
| AP11S1679 | TS08FX9523 | TS08EM2576 | AP29AY7762 |
| AP10AG4704 | AP25K9599 | TS08EC3043 | TS07GF0377 |
| TS11EC2868 | AP12E4102 | AP28DL4531 | AP09CJ0826 |
| AP09AU4237 | AP09BD1374 | TS29J0280 | AP27S0410 |
| TS07GA8915 | TS06EM1454 | AP5AL2098 | AP28AC3113 |
| AP21CJ0445 | AP11AU2899 | AP16BZ0869 | AP29N2341 |
| AP29J3432 | AP11M1074 | TS07GP1146 | AP09CD8371 |
| AP10AE2138 | AP24M6445 | TS08EF4930 | AP29G1839 |
| AP39LU0231 | AP29G6162 | AP29BC0825 | AP09CU7375 |
| AP29R3498 | | | |

హయత్ నగర్, మేజర్ న్యూస్ః నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడపడంతో పట్టుబడి, చాలాన్లు కట్టని వాహనదారులు వెంటనే పెండింగ్ చాలాన్లు చెల్లించి వాహనాలు తీసుకెళ్ళాలని ఎల్బీనగర్ ట్రాఫిక్ సీఐ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఎల్బీనగర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో వివిధ రకాల 61 మోటార్ వాహనాలు నిబంధనలు ఉల్లంఘించి కేసులలో పట్టుబడ్డాయని, వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్ ఆధారంగా వాటి యజమానులకు నోటీసుల రూపంలో పోస్ట్ ద్వారా సమాచారం ఇచ్చినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదన్నారు. ఇప్పటికైనా వాహన యజమానులు, వాటికి సంబంధించిన సరైన ధ్రువీకరణ పత్రాలు చూపించి, పెండింగ్ చాలాన్లు చెల్లించి తీసుకెళ్లాలని సూచించారు. లేని పక్షంలో చట్ట ప్రకారం నిబంధనల మేరకు వేలం వేయడం జరుగుతుందని, ఇతర సమాచారం కోసం 87126 62773 ను సంప్రదించాలని చెప్పారు.

# 26బీసీ కులాలను బీసీ జాబితాలో తిరిగి చేర్చాలి : ఆళ్ల రామకృష్ణ



ముషీరాబాద్ /రవీంద్ర భారతి, మేజర్న్యూస్ : లక్డీకపూల్ కలెక్టరేట్లో జరిగిన బీసీ కమిషన్ మహిరంగ విచారణలో ఆళ్ల రామకృష్ణ పాల్గొన్నారు బీసీ కమిషన్ బహిరంగ విచారణ పట్ల తెలంగాణ 26బీసీ డిలీటెడ్ కమ్యూనిటీస్ అధ్యక్షులు ఆళ్లరామకృష్ణ హర్షం వ్యక్తం చేసారు. 45సంవత్సరాలుగా బీసీ సంక్షేమ పథకాలను అనుభవించిన 26బీసీ కులాలను గత తెలంగాణలోని కేసీఆర్ ప్రభుత్వం తొలగించిందని కమిషన్ ముందు ఆవేదన వ్యక్తం చేసారు.దీనిపై సుప్రీంకోర్టులో కూడా తాము న్యాయపోరాటం చేస్తున్నామని, కానీ అప్పటి తెలంగాణ ప్రభుత్వం సరిగా ప్రతిస్పందించకపోవడంతో సుప్రీంకోర్టు తీర్పు వాయిదా పడుతుందన్నారు.బీసీ కమిషన్ వెంటనే స్పందించి తొలగించబడిన 26 బీసీ కులాలను తిరిగి బీసీల జాబితాలో చేర్చాలని, సరైన ఏబీసీడీ.. గ్రూపుల్లో చేర్చాలని ఆళ్ల రామకృష్ణ కోరారు. ఏ జిల్లాల్లో ఎంతమంది జనాభా ఉన్నారో తొలగించబడిన కులాల జనాభాను తమకు జాబితా ఇవ్వాలని కమిషన్ ఛైర్మన్ కోరగా ఆ వివరాలను వెంటనే అందజేస్తామని ఆళ్ల రామకృష్ణ కమిషన్కు తెలిపారు.బీసీ కమిషన్కు ఈ మేరకు ఓ వినతి పత్రాన్ని ఆయన సమర్పించారు.

# రక్తదానం చేయడం సామాజిక సేవగా స్వీకరించాలి

▶▶ రక్త దానంలో యువత ముఖ్య పాత్ర పోషించాలి

▶▶ సామాజిక సేవకులు, వృత్తి జీవి డా. మార్కండేయులు



వనస్థలిపురం మేజర్న్యూస్ః రక్తదానం చేయడం ఒక సామాజిక సేవగా భావించాలని, యువత రక్తదానం చేయడంలో ముఖ్య పాత్ర పోషించాలని సామాజిక సేవకులు, వృత్తిజీవి డాక్టర్ మార్కండేయులు పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు తాను 152 సార్లు రక్తదానం చేసి సమాజ సేవలో తన వంతు పాత్రను పోషిస్తున్నానని ఆయన తెలిపారు. కార్తీక మాస వన భోజన మహోత్సవం సందర్భంగా వనస్థలిపురంలోని కాపు భవన్ వేదికగా జరుగనున్న రక్తదానం శిబిరంకు తాను ముఖ్య అతిధిగా పాల్గొంటు 153వ సారి రక్తదానం చేయడానికి ముందుకు వస్తున్నానని, యువత కూడా భారీ ఎత్తున ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి సమాజ సేవలో తమ వంతు పాత్రను పోషించాలని ఈ సందర్భంగా ఆయన యువతకు పిలుపునిచ్చారు.

# సైబర్ మోసం

హయత్ నగర్, మేజర్ న్యూస్ః సైబర్ మోసగాళ్లు ఓ వ్యక్తి బ్యాంకు ఖాతా నుంచి రూ.1.35 లక్షలను కాజేసిన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హస్తినాపురం నార్త్ కస్తూరి కాలనీకి చెందిన పల్లా వెంకట్రెడ్డికి ఇటీవల ఆయనకు తెలియకుండా ఏపీకే ఫైల్ (పీఎం కిసాన్) ద్వారా ఓ లింగ్ వచ్చింది. ఆయనకు తెలియకుండానే ఇన్స్టాల్ అయ్యి, ఫోన్ కూడా హ్యాక్ అయ్యింది. ఆ వెంటనే అతడి రెండు ఇండస్ ల్యాండ్ క్రెడిట్ కార్డు, ఆర్బీఎల్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ నుంచి మొత్తం రూ. 1,35,528 డబ్బులు డెబిట్ కావడంతో వెంటనే అలర్ట్ అయిన వెంకట్రెడ్డి 1930లో ఫిర్యాదు చేశాడు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



మహారాష్ట్ర లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భారీ విజయాన్ని సాధించిన సందర్భంగా మహారాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో సంబరాల్లో మునిగి తేలిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,ఆర్బూర్ శాసన సభ్యులు రాకేష్ రెడ్డి,మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చింతల మాణిక్య రెడ్డి ఇతర నాయకులతో కలసి విలేకరుల సమావేశం లో పాల్గొన్నారు.

# నగరంలో మొదలైన క్రిస్మస్ సందడి





సోమాజిగూడ/మేజర్ న్యూస్ : భాగ్యనగరంలో క్రిస్మస్ సందర్భంగా నిర్వహించే కేక్ మిక్సింగ్ కార్యక్రమాలు ఆ హోటల్స్ ఘనంగా నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా హైదరాబాద్ బేగంపేటలోని కలనరి హోటల్ మేనేజ్మెంట్ ఇండియా కేక్ మిక్సింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పలువులో ప్రముఖులు పాల్గొన్నారు. దాదావు వివిధ రకాలైన డ్రై ఫ్రూట్స్ 55 కేజీలను మిక్స్ చేశారు ఇందులో వైన్స్ కలువుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. నెల రోజులపాటు వీటిని ఉంచి క్రిస్మస్ మందు తర్వాత వీటిని కస్టమర్లకు అందజేయనున్నట్లు హోటల్ నిర్వాహకులు తెలిపారు.

సందడిలో పండ్లు... చింతించాల్సిన అవసరం లేదు ఈఫిల్ మరియు చార్మినార్, లెట్స్ గెట్ మెర్రీ బ్రాండ్ కాయ్ అని సగర్వంగా పిలువబడే క్యులినరీ అకాడమీ ఆఫ్ ఇండియా, పాక కళాత్మకత మరియు సాంస్కృతిక కలయిక యొక్క అద్భుతమైన వేడుకలో 22 నవంబర్ 2024 శుక్రవారం నాడు తన వార్షిక పండ్ల మిక్సింగ్ వేడుకను నిర్వహించింది. మిక్సింగ్ ఫ్రూట్స్ అండ్ కల్చర్ అనే థీమ్ ఈ శక్తివంతమైన ఈవెంట్ యొక్క సారాంశాన్ని అందంగా నిక్షిప్తం చేసింది. బొమి పటేల్ ముఖ్య అతిథితో పాటు విశిష్ట ముఖ్య అతిథిగా, అలయన్స్ ఫ్రాంకైస్ ఆఫ్ హైదరాబాద్ గౌరవనీయమైన డైరెక్టర్ మౌడ్ మిగేవ్ లు పాల్గొన్నారు. సృజనాత్మకత యొక్క అద్భుతమైన ప్రదర్శనలో, విద్యార్థులు ఐకానిక్ ల్యాండ్మార్క్లను రూపొందించారు–చార్మినార్ మరియు ఈఫిల్ టవర్–అనే రంగురంగుల డ్రై ఫ్రూట్ల శ్రేణిని ఉపయోగించి, థీమ్ను సంపూర్ణంగా రూపొందించారు. చివరి సంవత్సరం విద్యార్థులు ఆనందభరితమైన వాతావరణంలో ఆనందించారు, ఉత్సాహంగా పండ్లను మిక్స్ చేస్తూ ఉత్సాహంగా థీమ్ను పఠించారు. ఈ పండ్లు సుగంధ సుగంధ ద్రవ్యాలు మరియు తియ్యని రసాల సింఫొనీలో ఒక నెల రోజుల పాటు నానబెట్టి, బ్రాండ్ కాయ్ ప్రసిద్ధి చెందిన లెజెండరీ ప్లం కేక్గా రూపాంతరం చెందుతాయన్నారు.

## మహిళలు స్వయం ఉపాధి
## స్వశక్తితో ఎదగాలి : కార్పోరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ కార్పోరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ తన జన్మదినం సందర్భంగా డివిజన్ లోని మహిళలకు గ్రైండింగ్ మిషన్ల సామాగ్రిని పంపిణి చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఉపాధి కల్పించుకోని గోప్ప స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాంగ్రేస్ పార్టీ అధ్యక్షురాలు సత్తమ్మతో పాటు నవనీత,సంధ్య,రమారెడ్డి,నిర్మల,అరుణ,మున్ని,గిరిజ,శిరీషలు ఉన్నారు.



బుర్రకథఃకిన్నెర ఆర్ట్ థియేటర్స్ ,తెలంగాణభాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో బుర్రకథ ప్రదర్శన జరిగింది. దొంతగాని వెంకటేశ్వర్లు బృందం సీతారామ కళ్యాణం బుర్రకథ కళాప్రదర్శన ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.రూ.10వేల నగదు బహుమతిని ప్రదానం చేసి ఆత్మీయంగా సత్కరించింది కిన్నెర సంస్థ.. ః ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్

## విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన శ్రీచైతన్య విద్యా సంస్థల యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి
### జార్జిరెడ్డి పిడిఎస్యు రాష్ట్ర కమిటీ డిమాండ్

హైదరాబాద్, మేజర్న్యూస్: హైదరాబాద్ మియాపూర్ శ్రీచైతన్య బాయ్స్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కౌశిక్ రాఘువ అనే విద్యార్థి అదే కాలేజీ హాస్టల్లో ఉరి వేసుకుని చనిపోయాడు. ఈ మరణానికి శ్రీచైతన్య యాజమాన్యమే కారణమని జార్జిరెడ్డి పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, (రీసెర్చ్ స్కాలర్, ఓయూ), ఎస్. నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్లు ఆరోపించారు. తక్షణమే శ్రీచైతన్య విద్యా సంస్థల యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజుల పేరుతో విద్యార్థులను వేధించడం, కుటుంబ సభ్యులను అవమానించడం, విద్యార్థులను ఆత్మహత్యకు ప్రేరేపించడం శ్రీచైతన్య జూనియర్ కళాశాల నిర్వాహకులకు పరిపాటిగా మారిందని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆ విద్యా సంస్థలలో ఫీజులు ఉంటాయని, వాటి వసూలు కోసం విద్యార్థులను, తల్లిదండ్రులను తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తారని అన్నారు. తమ (మార్కెట్) లాభాల పెరుగుదల కోసం విద్యార్థులను ర్యాంకులు సాధించే యంత్రాలుగా మార్చి మానసికంగా చిత్రవధలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మానసి ఒత్తిడి చర్యల మూలంగా విద్యార్థులు విలువైన తమ ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల నిర్వహణపై విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన వారి దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందని అన్నారు. తెలంగాణలో లక్షలాది మంది జీవితాలతో చెలగాటం ఆడుతున్న కార్పొరేట్ శ్రీచైతన్య, నారాయణ లాంటి కార్పొరేట్ విద్యా సంస్థల నిర్వహణ తీరుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయాలుగా మారిన శ్రీచైతన్య విద్యా సంస్థలపై సమగ్ర విచారణకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తక్షణమే ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి కౌశిక్ రాఘువ మృతికి శ్రీచైతన్య విద్యాసంస్థల యాజమాన్యం బాధ్యత వహిస్తూ వారి కుటుంబానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. శ్రీచైతన్య, నారాయణ లాంటి కార్పొరేట్ విద్యా సంస్థలలో పదుల సంఖ్యలో విద్యార్థుల మరణాలు జరుగుతున్న నేపథ్యంలో ఆ విద్యా సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీచైతన్య, నారాయణ లాంటి కార్పొరేట్ విద్యా సంస్థలలో జరుగుతున్న విద్యార్థి మరణాలపై విచారణ కోరుతూ విద్యార్థి, ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీలను సమన్వయం చేసుకుని త్వరలో భారీ విద్యార్థి పోరాటం రూపాన్ని ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

## మల్లేపల్లి మైనార్టీ పోస్టు మెట్రిక్ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః వసతిగృహంలోని పిల్లలకు నాణ్యమైన భోజనంను అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వార్డెన్ను ఆదేశించారు. శనివారం సాయంత్రం మల్లేపల్లిలోని ప్రభుత్వ మైనార్టీ పోస్ట్ మెట్రిక్ గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని పరిసరాలను,వసతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహంలోని పిల్లలకు ఏలాంటి ఆరోగ్యకరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పటిష్టమంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,శీతాకాలంలో పిల్లలకు జలుబు,జ్వరాలు రాకుండా చూడాలని వార్డెన్ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ టి. రవి,హాస్టల్ వార్డెన్ అంకుష్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి.జె.పి. కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



అబిడ్స్జోన్ ఇన్ఛార్జ్,మేజర్న్యూస్ః బి.జె.పి. కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ జన్మదినని పురస్కరించుకుని శనివారం కార్వాన్ ఉప్పర్బస్తీలోని శ్రీ బాలాంజనేయస్వామి దేవాలయంకు దేవర శ్రీనివాస్ వెళ్ళి ప్రత్యేకంగా స్వామివారికి అభిషేకం,వివిధ దేవతామూర్తులకు ప్రత్యేకగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేకంగా దేవర శ్రీనివాస్ను ఆశీర్వదించి, అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.జె.పి. రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి,జియాగూడ కార్పొరేటర్ బి. దర్శన్,బి.జె.పి. నాయకులు ఇంద్రసేనారెడ్డి,బాలప్రసాద్ తివారి,బి. ఆశోక్కుమార్ యాదవ్, మురళికృష్ణ గౌడ్,రాజేందర్ ,గంగాధర్,నామా యాదగిరి నేత,కట్ల ఆశోక్ ,కృష్ణా గుప్తా,చిలంపల్లి పెంటప్ప,ప్రభు పూజారి,వెంకటేష్ సాగర్తోపాటు కార్వాన్ నియోజకవర్గంకు చెందిన వివిధ విభాగాల బి.జె.పి. నేతలు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని దేవర శ్రీనివాస్కు ప్రత్యేకంగా జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు.

## వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సత్యసాయి 99 జన్మదిన వేడుకలు
### వేడుకల్లో పాల్గొన్న రవీందర్ యాదవ్



చందానగర్,మేజర్ న్యూస్ : సత్యసాయి బాబా జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. శనివారం మియాపూర్ ప్రశాంత్ నగర్ లోని సత్యసాయి నిలయంలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 99వ జన్మదిన మహోత్సవం సందర్భంగా వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో జన్మదిన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలను అక్కున చేర్చుకొని అండగా నిలిచారని గుర్తు చేశారు. భక్తులకు బాబా మనోధైర్యాన్ని నింపి సుఖ సంతోషాలతో జీవించేలా ప్రోత్సహించారన్నారు. కేవలం భక్తికే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ సత్యసాయి బాబా ముందున్నారని అన్నారు. సత్యసాయి బాబా ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలతో ప్రజల్లో నిత్యం జీవించే ఉన్నారన్నారు. సత్యసాయి భక్తుల హృాఎదయాల్లో అనునిత్యం పూజించబ డుతుంటారని రవీందర్ యాదవ్ అన్నారు.

# చలిగాలి తీవ్రం..జర భద్రం

● ఫ్లూ విషయంలో అప్రమత్తంగా ఉండాలి ● చిన్నపిల్లలు, గర్భిణులు, వృద్ధులు మరింత జాగ్రత్త ● చలిగాలి సోకకుండా ఊలుదుస్తులు ధరించాలి ● పోషకాహారంతో రోగనిరోధక శక్తి పెంచుకోవాలి ● కామినేని ఆస్పత్రి వైద్యుల సూచన,




హైదరాబాద్, మేజర్ న్యూస్ : తెలంగాణ వ్యాప్తం గా రాబోయే వారం రోజుల పాటు చలిగాలులు చాలా తీవ్రంగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. దీనివల్ల ఫ్లూ జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం కూడా హెచ్చరించింది. మూడేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, 65 ఏళ్లు దాటిన వృాఎద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఏమాత్రం వ్యాధి లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపింది. ఈ నేపథ్యంలో.. శీతాకాలంలో, ముఖ్యంగా చలిగాలులు తీవ్రంగా ఉన్న సమయంలో వచ్చే సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స పద్ధతుల గురించి ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్టు డాక్టర్ రవీందర్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ హరికిషన్, కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ డాక్టర్ కంచన్ ఎస్ చన్నావర్ మీడియాతో మాట్లాడారు.డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. చలిగాలుల వల్ల శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఎక్కువవుతాయి. అప్పర్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్లయితే సైనస్లోను, లోయర్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్లయితే ఊపిరితిత్తుల్లోను వస్తాయి. ఈ సమయంలో ఎక్కువగా వైరల్ న్యుమోనియా, బ్యాక్టీరియల్ న్యుమోనియా వచ్చే ప్రమాదం ఉంటుంది. కాబట్టి.. ముఖ్యంగా పిల్లలు, గర్భిణులు, వృాఎద్ధులు జాగ్రత్తగా ఉండాలి. ఊలు దుస్తులు ధరించడం, చలికి గురయ్యే ప్రాంతాల్లో ఉండకపోవడం,రాత్రివూట చలినుంచి కాపాడే రగ్గుల్లాంటివి తప్పకుండా వాడడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఏమాత్రం సమస్య అనిపించినా తొలిదశలోనే వైద్యులను సంప్రదిస్తే చాలా వరకు తక్కువ సమయంలోనే తగ్గిపోతుంది. ఆలస్యం చేస్తేమాత్రం ఇది ప్రమాదకరంగా పరిణమిస్తుంది. లక్షణాలు ఇవీ.. చికిత్స ఇలా..శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు వచ్చినప్పుడు ముఖ్యమైన లక్షణం దగ్గు. దాంతోపాటు జలుబు, శ్వాసలో ఇబ్బంది, పిల్లికూతలు కూడా వస్తాయి. ఇలా కాకుండా కొన్నిసార్లు.. కేవలం జ్వరం, తల తిరగడం, పెద్దవారిలో డల్ అయిపోవడం, గుండె దడగా ఉండడం లాంటివి కూడా ఉంటాయి. ఈ వారం రోజుల్లో వీటిలో ఏ లక్షణం వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదిస్తే వ్యాధిని కనుగొనేందుకు, కోలుకునేందుకు అవకాశం ఉంటుంది. వీటికి సాధారణంగా నెబులైజేషన్, యాంటీబయాటిక్స్, వ్యాధి లక్షణాలను బట్టి వాటిని తగ్గించే మందులు వాడతాం. అసలు చాలామందికి మన శరీరంలోని రోగ నిరోధక శక్తితోనే తగ్గుతుంది. ఆలస్యం చేస్తే మాత్రం ఎమర్జెన్సీలో చేరాల్సి వస్తుంది. ఉష్ణోగ్రతలు తగ్గుతున్నప్పుడు ఇంకా జాగ్రత్తగా ఉండాలి. పగటికి, రాత్రికి చాలా తేడా ఉంటుంది. రాత్రివూట చలికి లోనవకుండా ఇంకా జాగ్రత్త పాటించాలి. తగిన పోషకాహారంతో రోగనిరోధక శక్తిని కాపాడుకోవాలి. రోజుకు కనీసం ఏడెనిమిది గంటలు నిద్రపోవాలి. వృాఎద్ధులు కోలుకోవాలంటే ఎక్కువ సమయం వ్యాధి అనేది ఎవరికైనా రావచ్చు. అయితే యుక్తవయసు వారి కంటే 65-70 ఏళ్లు దాటినవారికి రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. వీరికి సమస్యలు వచ్చే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. వీరిలో వైరల్, బ్యాక్టీరియా ప్యాటర్న్ ఒకేలా ఉంటుంది. కానీ యుక్తవయసులో ఉన్నవారు 24 గంటల్లో కోలుకుంటే వీరికి 48 నుంచి 72 గంటల వరకు సమయం పడుతుంది. గర్భిణులూ మందులు వాడాల్సిందే: గర్భిణులు అన్నిరకాల మందులు తీసుకోకూడదని చెబుతుంటారు. కానీ, మొదటి 12 వారాల వరకు మాత్రమే కొంత జాగ్రత్తగా చూసుకోవాలి. ఆ తర్వాత సాధారణంగా లక్షణాలను బట్టి అన్ని రకాల మందులు ఇవ్వచ్చు. వాటివల్ల బేబీకి అపాయం జరగదు. బేబీకి ఏమైనా అవుతుందేమోనన్న భయంతో మందులు అస్సలు వాడకపోతే.. తల్లికి ఉండే ఇన్ఫెక్షన్ శిశువుకు కూడా సోకే ప్రమాదం ఉంటుంది. అందువల్ల వైద్యుల సలహాలు తీసుకుని తగిన మందులు తప్పనిసరిగా వాడాలి అని డాక్టర్ రవీందర్ రెడ్డి సూచించారు.

**పాటించాల్సిన జాగ్రత్తలివీ :** ఇదే విషయం గురించి ఆస్పత్రికి చెందిన ★సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ హరికిషన్ మాట్లాడుతూ, జ్వరం ఎక్కువగా వస్తున్నా, ఊపిరి పీల్చుకోవడం కష్టం అవుతున్నా,పెదవులు నీలంగా మారుతున్నా, ప్రవర్తనలో తేడా గమనించినా.. వెంటనే వైద్యులను సంప్రదించాలి. దగ్గుతున్నప్పుడు, తుమ్ముతున్నప్పుడు తప్పనిసరిగా నోటిని కర్చీఫ్తో మూసుకోవాలి. చేతులు ఎప్పటికప్పుడు సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. ఇతరుల నుంచి కొంత దూరం పాటించాలి. తగినంత నీరు తాగాలి. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం కావాలి. ఇతరులతో షేక్ హ్యాండ్లు ఇవ్వద్దు. అనారోగ్యంతో ఉన్నవారికి దూరంగా ఉండాలని చెప్పారు.

డాక్టర్ కంచన్ ఎస్ చన్నావర్ మాట్లాడుతూ, ఇన్ఫ్లుయెంజా వైరస్ల వల్ల వచ్చే సీజనల్ ఫ్లూ అనేది అన్ని వయసుల వారికీ వస్తుంది. పిల్లల్లో దీని ప్రభావం ఎక్కువ. వారికి రోగ నిరోధక శక్తి అప్పుడప్పుడే రూపొందుతుంది, దానికితోడు స్కూళ్లలోను, డే కేర్ సెంటర్లలోను అందరితో కలిసి ఉంటారు కాబట్టి వ్యాధులు సోకే ముప్పు ఎక్కువ. ఇన్ఫ్లుయెంజా వైరస్లలో ఏ, బీ, సీ, డీ అనే నాలుగు రకాలుంటాయి. ఎవరైనా దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, మాట్లాడినప్పుడు వచ్చే గాలి తుంపరల నుంచి సోకుతుంది. ఏదైనా ఉపరితలం మీద వైరస్ను ముట్టుకుని, అదే చేత్తో ముక్కు, నోరు, కళ్లు తాకినా వస్తుంది. ఇన్ఫెక్షన్ ఉన్న వారికి దగ్గరగా ఉన్నా వస్తుంది. పిల్లలకు సాధారణంగా తీవ్రజ్వరం, చలి, ఒళ్లునొప్పులు, గొంతు బొంగురుపోవడం, ముక్కు కారుతుండడం, దగ్గు, అలసట, వాంతులు, విరేచనాలు లాంటి లక్షణాలు ఉంటాయి. ఆరు నెలలు దాటిన పిల్లలకు తప్పనిసరిగా ఫ్లూ వాక్సిన్ వేయించాలి. ఏడాదికోసారి ఇలా వేయిస్తే చాలావరకు ఫ్లూ జ్వరాలు రావు. చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి, 20 సెకండ్ల పాటు సబ్బు, నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇతర జాగ్రత్తలన్నీ పెద్దలు తీసుకున్నట్లే పిల్లలూ తీసుకోవాలి. 104 డిగ్రీల కంటే ఎక్కువ జ్వరం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఫ్లూ నివారణలో పాఠశాలలది కీలకపాత్ర. అనారోగ్యంగా ఉన్న పిల్లలను ఇళ్లకు పంపేయడం, మిగిలిన వారిని జాగ్రత్తగా గమనించి పరిశుభ్రత నేర్పడం వారి విధి అని డాక్టర్ కంచన్ ఎస్ చన్నావర్ సూచించారు.

## హాలిడే ప్యాకేజీలపై 70వేల క్యాష్ డిస్కౌంట్, బంపర్ డ్రా ప్రకటించిన సదరన్ ట్రావెల్స్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : 1970 న్యూ ఢిల్లీలో సదరన్ ట్రావెల్స్ స్థాపించబడి , టూరిజం మరియు హాస్పిటాలిటీ రంగంలో దేశంలోని ప్రముఖ సంస్థల్లో ఒకటైన సదరన్ ట్రావెల్స్ తమ అతిపెద్ద డిస్కౌంట్ సిల్ ట్రావెల్ హంగామా సిల్ 2024 తో వచ్చింది. ఈ గ్రాండ్ ట్రావెల్ హంగామా సిల్ నవంబర్ 22, 2024 నుండి భారతదేశంలోని తమ సంస్థ కార్యాలయాలలో జరుగుతుంది. ఈ ట్రావెల్ హంగామా సేల్ సమయంలో, సదరన్ ట్రావెల్స్, అంతర్జాతీయ మరియు దేశీయ టూర్ ప్యాకేజీలపై బెస్ట్ -ఇంటర్నేషనల్ డెమెస్టిక్ హాలిడే ప్యాకేజీలపై గరిష్టంగా 70వేల క్యాష్ డిస్కౌంట్ ఆఫర్లు2500 కంటే ఎక్కువ అంతర్జాతీయ దేశీయ ప్యాకేజీ టూర్లపై భారీ తగ్గింపు.మహాధమాకా లక్కీ డ్రాలో కియా కార్, బైక్ , సింగపూర్ ప్యాకేజీ, 10 గ్రాముల గోల్డ్ కాయిన్ , మరెన్నో గెలుచుకునే అవకాశం కలదు.కోవిద్ తర్వాత, ట్రావెల్ మరియు టూరిజం పరిశ్రమ దేశీయంగా మరియు అంతర్జాతీయంగా గొప్ప వురోగతి చవిచూసింది మరియు సదరన్ ట్రావెల్స్ ఈ వురోగతిలో ముందంజలో ఉంది. సదరన్ ట్రావెల్స్ బుకింగ్లో గత సంవత్సరంతో పోలిస్తే 150 శాతం వృాఎద్ధి రేటుతో ముందుకు సాగుతుంది అని సదరన్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ. కృాఎష్ణ మోహన్ అన్నారు. ఈ పెరుగుదల దేశీయ మరియు అంతర్జాతీయ యాత్రలను ఆస్వాదించే ప్రయాణికులలో నూతన ఉత్సాహాన్ని నింవుతుంది. సదరన్ ట్రావెల్స్ దేశీయంగా, అయోధ్య, వారణాసి మరియు కాశీ వంటి ప్రసిద్ధ వుణ్యక్షేత్రాలు, కాశ్మీర్, కేరళ, సిక్కిం, గోవా, వంటి సుందరమైన ప్రదేశాలను ప్రకృాఎతి ప్రేమికులకు ఉత్తమ ఎంపికలుగా ఉన్నాయి, అంతర్జాతీయంగా, ప్రయాణికులు యూరోప్, శ్రీలంక, వియత్నాం మరియు కంబోడియా, దుబాయ్ షాపింగ్ ఫెస్ట్ వంటి సుందరమైన ప్రదేశాలను సందర్భచగలరు.ట్రావెల్ హంగామా సేల్ లో ప్రయాణికులు తమకు నచ్చిన ఏదైనా టూర్ ప్యాకేజీని భారీ డిస్కౌంట్ లో పొందవచ్చు. తమకు నచ్చిన టూర్ 5000/- టోకెన్ అడ్వాన్సుతో బుక్ చేసుకోగలరు. ఈ అడ్వాన్సును దేశీయ మరియు అంతర్జాతీయ టూర్లకు వినియోగించుకోవచ్చుఈ సంవత్సరం, సదరన్ ట్రావెల్స్ దేశీయ మరియు అంతర్జాతీయ గమ్యస్థానాలకు 2500+ కస్టమైజ్డ్ మరియు గ్రూప్ ప్యాకేజీలను ప్రారంభించింది. యూరప్, జపాన్ చెర్రీ బ్లోసమ్, ఆఫ్రికా, స్కాండినేవియా మరియు ఆస్ట్రేలియా, దుబాయ్, యూ ఎస్ ఏ , కెనడా మరియు ఫార్ ఈస్ట్ ఆసియా, ప్యాకేజీలను అందిస్తున్నారు దేశీయ ప్రయాణికుల కోసం, రాజస్థాన్, కేరళ, అండమాన్, చార్ ధామ్ యాత్ర, హిమాచల్, కాశ్మీర్, ఈశాన్య, తమిళనాడు మరియు గుజరాత్ వంటి ప్రదేశాలు ఉన్నాయి. మీరు తక్కువ బడ్జెట్ లో ప్రయాణం, ఫ్యామిలీ హాలిడేస్, హనీమూన్లు, వెల్నెస్ రిట్రీట్లు, సాహస యాత్రలు లేదా గ్రూప్ యాత్రలు కోసం వెతుకుతున్నా, ట్రావెల్ హంగామా సిల్ లో అన్నీఉన్నాయి. అన్నారు

## భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 99వ జన్మదిన వేడుకలు

### పాల్గొన్న పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో భగవాన్ శ్రీ సత్య సాయి మందిరంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ట్రస్ట్ సభ్యులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 99 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మహా నారాయణ సేవ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్ ,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీక్షణం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎమెల్సీ శంభీపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రతీక్షణం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, ప్రజల తన దృాఎష్టికి తీసుకు వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సాయశక్తుల కృాఎషి చేస్తున్నానని ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభిపూర్ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా, అందుకు ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## గోకుల్ ఫ్లాట్స్లో అగ్నిప్రమాదం





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ఫ్లాట్స్, ఎస్ అండ్ ఎస్ హోమ్స్ ఫ్లాట్ నంబర్స్ 367, 368లో షాక్ సర్క్యూట్ జరిగింది. మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటన సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది, స్థానికులతో కలిసి మంటలను ఆర్పి వేశారు. ఈ భవనానికి ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ లేవని ఫైర్ సిబ్బంది గుర్తించారు. ఇంట్లో చిక్కుకున్న వృాఎద్ధులు మోహన్ దాస్, కృాఎష్ణవేణిలను ఫైర్ సిబ్బంది క్షేమంగా బయటకు తీసుకువచ్చారు. ఈ భవనానికి ఫైర్ సేఫ్టీ పరికరాలు లేవని ఫైర్ సిబ్బంది గుర్తించారు. అయితే అక్కడున్న నివాసితులకు ఎలాంటి ప్రాణహాని జరగలేదని తెలిపారు.

## యువకుడి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: అకౌంట్లో డబ్బులు డ్రా చేసుకోవడానికి వెల్లిన యువకుడు అదృాఎశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద అంబర్ పేట కు చెందిన ఏదుల అరుణ్ కుమార్ స్థానికంగా ఉన్న ఎస్బిఐ బ్యాంకులో శాలరీ క్రెడిట్ అయ్యిందని, తెచ్చుకుంటానని చెప్పి రాంనగర్ నుంచి పెద్ద అంబర్పేటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అతడికి ఫోన్ చేయగా ఫోన్ తీయడం లేదు. పెద్ద అంబర్పేట నందు వెతకగా ఎటువంటి ఆచూకీ లేదు. తల్లి ఏధుల లత ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

